కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
మంగళవారం 15, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

## అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

16లో..


# జరిగింది చెప్పరు.. జరగకుండా ఆపరు..

## ఖాకీల తీరుపై విమర్శలు

2 లో..



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు శ్రమించే పోలీసుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి.టెక్నాలజీ ఇంత పెరిగిన కూడా కరీంనగర్ జిల్లాలో క్రైమ్ రెట్ పెరుగుతుండటం గమనార్హం.. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నేర నియంత్రణ చేయాల్సిన పోలీసులు అవగాహన కల్పించడం మరిచారు. ఫలితంగా నేరాలు పెరిగిపోతుండగా నియంత్రించడంలో వెనుకబడుతున్న ఖాకీల తీరుపై వార్త ప్రత్యేక కథనం....



**ఒకే తరహా వరుస చోరీలు:**
జిల్లాలోని కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో కొద్దిరోజుల క్రితం ఒక ఇంట్లో దొంగలు పడి అందినకాడికి దోచుకుపోయారు. కరీంనగర్ విద్యారణ్యపురి ప్రాంతంలో ఇదే తరహాలో చోరీ జరిగింది. కరీంనగర్ బస్టాండ్ లో రోజుకొక దొంగతనం జరుగుతుంది. దొంగలు దొరికితే తప్ప ఇటువంటి నేరాలు బయటకు రావడం లేదు... ఇలా రోజుకొక్కచోట నేరాలు పెరిగిపోతున్న పోలీసులు వాటి పరిశోధన కోసం ప్రయత్నిస్తున్నారే తప్ప నేరం జరగకుండా అవగాహన కల్పించడం పై దృష్టి సారించడం లేదు.నిందితులు నేరం చేయడంలో కొత్త తరహా పద్ధతులను ప్రయోగిస్తూ లెక్కకు మించి నేరాలు చేస్తుండగా పోలీస్ ఇది సవాల్ గా మారిందనే చెప్పుకోవచ్చు..

2 లో..



# రైతు రాజ్యంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మచ్చుపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

ముత్తారం, ప్రభాతవార్త: రైతు రాజ్యంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఏక కాలంలో 2లక్షల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతులకు సన్న బియ్యంకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు.

# నాడు పీడిత జనం కోసం వనంలోకి.. నేడు అనారోగ్యంతో జనంలోకి..



2 లో..

కోరుట్ల, ప్రభాతవార్త : గత 40సంవత్సరాల క్రితం బానిసత్వానికి పరాకాష్టగా ఉన్న సమయంలో బానిసత్వాన్ని అణిచివేయాలని, తాడిత, పీడిత ప్రజలకు మేలు చేసి వారికి అండగా ఉండాలని అప్పుడు జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో ఉదృతంగా ఉన్న అప్పటి పీపుల్స్‌వార్ ఇప్పటి మావోయిస్ట్ పార్టీకి ఆకర్షితురాలై వన ంలోకి వెళ్లింది. తన భర్త ఎన్నుకున్న దారిలోనే తాను నడువాలని సంకల్పించుకొని కథలాపూర్ మండలంలోని స్వంత గ్రామం సిరికొండ, అత్తగారి పట్టణమైన కోరుట్లకు చెందిన బత్తుల గంబాల్ అలియాస్ పసుల వసంత అలియాస్ మమతక్క నక్సలిజంలో చేరింది.



40సంవత్సరాలు అటవీ బాట పట్టిన గంబాల్ అలియాస్ మమతక్క
చత్తీస్‌ఘడ్ కాఘూర్‌లో లొంగిపోయిన గంబాల్ కోరుట్లకు చేరిన మాజీ నక్సలైట్

# జరిగింది చెప్పరు.. జరగకుండా ఆపరు...

**సాంకేతిక నేరాలపై ఒకలా:**

నిత్యం మహిళా నేరాలపై,సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పే పోలీస్ లు, సాధారణ నేరాలపై అవగాహన కల్పించడం లేదు. జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ ప్రసార మాధ్యమాలా ద్వారా ప్రచారం కల్పించే అవకాశం ఉన్నప్పటికి ఆదిశగా మొగ్గు చూపడం లేదు..ఎందుకంటే ఖాకీలు సమాచారం ఇవ్వడం ద్వారా పోలీస్ శాఖ పనితీరుపై విమర్శలు వస్తాయని మీడియాను దగ్గరకు రానివ్వడం లేదనే ఆరోపణలు లేకపోలేదు.వాటితో పాటు న్యాయస్థానాల ఆదేశాలు అంటూ నేరస్థులను కూడా బయటి ప్రపంచానికి తెలియనివ్వడం లేదు.నేరస్థుడు ఎవరో బయటి ప్రపంచానికి తెలిసినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటారన్నది తెలిసిన విషయమే.ఒకప్పుడు చోరీలకు పాల్పడే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్ లలో పాటు పబ్లిక్ ఏరియాలు,రద్దీప్రాంతాల్లో బహిరంగంగా ప్రదర్శించేవారు.అయితే పోలీస్ ల అనాలోచిత నిర్ణయాలతో నిందితులు శిక్ష పడకుండా తప్పించుకున్న ఘటనలు కూడా లేకపోలేదు. నేరం రుజువు కాకపోవడం వాళ్ళు నిందితులు దర్జాగా సమాజంలో తిరిగి మళ్ళీ నేరాలకు పాల్పడుతున్నారు.

**అవగాహనే అసలు నియంత్రణ:**

నిత్యం సమాజంలో జరిగే ఘటనలపై అవగాహన కల్పించడం ద్వారా నేరాలను నియంత్రించగలిగే అవకాశాలు లేకపోలేదు.ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి అనే విషయం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రతపడతారు. దీంతో నేరాలు తగ్గి పోలీసులకు పనిభారం తగ్గుతుంది.ఇప్పటికైనా అందుబాటులో ఉన్న టెక్నాలజీ ఉపయోగించి పోలీసులు క్రైమ్ రెట్ తగ్గించడంలో ఎటువంటి చర్యలు చేపడతారో అనే చర్చ కొనసాగుతోంది.. జిల్లాలో జరుగుతున్న నేరాల నియత్రణ,కట్టడికి నయా కొత్వాల్ ఎటువంటి చర్యలు చేపట్టి అమలు చేస్తారో వేచి చూడాలి...

## నాడు పీడిత జనం కోసం వనంలోకి.. నేడు అనారోగ్యంతో జనంలోకి...

40సంవత్సరాల పాటూ వనం అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తూ అటు రైతులను ఆదుకోవడంలో... ఇటు తాడిత, పీడిత ప్రజలు, ఆదీవాసి జనాలకు చేరువై వారిని అనేక రంగాల్లో చైతన్యవంతులుగా తీర్చిదిద్దింది. పీడిత ప్రజలపక్షాన నిలిచి ఎన్నో ఎన్‌కౌంటర్ల మధ్య నుండి తప్పించుకొని నేడు అనారోగ్యంతో తిరిగి జనంలోకి చేరింది.

**కుటుంబ నేపథ్యం..**

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బత్తుల చిన్నగంబాల్ కోరుట్ల చెందిన పసుల రాంరెడ్డితో బాల్య వివాహం జరిగింది. పసుల రాంరెడ్డి 1985 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ అటెండర్‌గా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పనిచేయగా, పీపుల్‌వార్ పార్టీకి ఆకర్షితులై అటవీబాట పట్టారు. ఈ సమయంలోనే చందుర్తి మండలం కోనాపూర్‌లో అరెస్ట్ కాగా బెయిల్‌పై గ్రామానికి వచ్చి గంబాల్‌తో సంవత్సరం పాటూ ఉండి మళ్లీ అటవీ బాట పట్టాడు. తన భర్త రాంరెడ్డి బాటలోనే తాను నడువాలని నిర్ణయించుకున్న గంబాల్ సైతం పీపుల్స్‌వార్ పార్టీలో చేరింది. వీరిరువురికి ఒక కుమార్తె జన్మించగా గంబాల్ కోరుట్లకు వచ్చి తన బావకు కుమార్తెను అప్పగించి బాగోగులు చూడాలని వెళ్లిపోయింది. ఈ క్రమంలో గత ఎల్లారెడ్డిపేట్ మండలం మద్దిమల్ల వద్ద జరిగినా ఎన్‌కౌంటర్‌లో రాంరెడ్డి మృతి చెందాడు. దీంతో గ ంబాల్ ఆచూకీ కుటుంబ సభ్యులకు లేకపోవడంతో ఆమె సైతం మృతి చెందిందని భావించారు. వారి కుమార్తె భవానీ బావ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులుగా పెంచిపోషించారు.

**జనవరిలో లొంగిపోయిన గంబాల్ అలియాస్ మమతక్క**

సుమారు 40సంవత్సరాల పాటూ తాడిత, పీడిత జనం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, సుమారు 5ఎన్‌కౌంటర్లలో లిప్తపాటుతో తప్పించుకుంది. ఎన్నో ఎన్‌కౌంటర్లు చేసిన గంబాల్ అనారోగ్యానికి గురికావడం, చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం బస్తార్ పేర చేపడుతున్న ఆపరేషన్ ఉధృతంగా ఉండడంతో లొంగిపోవాలని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఉత్తర్‌బస్తార్, కాంకేర్‌లో సుమారు 7నుండి 8మంది పోలీసులకు లొంగిపోయారు. కాగా గంబాల్‌ను అప్పగిస్తే రూ. 8లక్షల రివార్డును అక్కడి ప్రభుత్వం ప్రకటించింది.

**ఆచూకీ చూపిన రిపోర్టర్**

జనవరిలో లొంగిపోయిన ఈ 8మంది నక్సలైట్లలకు తెలంగాణకు చెందిన గంబాల్ ఉండడంతో బీబీసీ రిపోర్టర్ జీవికె.ప్రసాద్ తెలంగాణ ప్రాంతంలోని కొంతమందికి ఈ సమాచారం చేరవేయడంతో ఈ సమాచారం కుటుంబ



సభ్యులకు అందింది. దీంతో గంబాల్ కుమార్తె భవాని, వరుసకు కొడుకైన పసుల కృష్ణ ప్రసాద్ చత్తీస్‌ఘడ్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఎలిసెలాను మార్చి నెలలో కలిసి గంబాల్ విషయం వివరించారు. స్పందించిన ఎస్పీ తమకు ఒక అప్లికేషన్ ఇస్తే గంబాల్‌ను అప్పగిస్తామని తెలపడంతో అప్లికేషన్ ఇచ్చి నెల రోజులకు గంబాల్‌ను కుటుంబ సభ్యులకు ఈ నెల 11వ తేదిన అప్పగించగా, ఈ నెల 12వ తేదిన తన స్వగ్రామమైన సిరికొండకు చేరింది.

**ఆనందంగా ఉంది : గంబాల్ కుమార్తె పసుల భావని**



తనను పెంచిన వారే తన తల్లిదండ్రులు అనుకున్నానని 2000 సంవత్సరంలో తన తండ్రి రాంరెడ్డి మృతి చెందడంతో తనకు అసలు విషయం తెలిసిందన్నారు. 40సంవత్సరాల తర్వాత తన తల్లిని కలుసుకోవడం ఆనందంగా ఉందని, తాను స్వయంగా చత్తీస్‌ఘడ్‌కు వెళ్లి తన తల్లిని తీసుకురావడంతో ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తాను పెళ్లి అయి వరంగల్ జిల్లా పరకాలలో ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నానని, తన తల్లిని కంటికి రెప్పాలా కాపాడుకుంటానంది. గంబాల్‌కు ఒక అన్న రాజం, ఒక అక్క పెద్ద గంబాల్, చెల్లి మమతలు ఉండడంతో వారు సోమవారం తన సోదరిని కలుసుకోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యుల మధ్య చిన్న గంబాల్ చేరడంతో ఆ కుటుంబ సభ్యులకు ఆనందాలకు అవదులు లేకుండాపోయాయి.

## జోరుగా వరి కోతలు

### -కోత మిషన్లకు పెరిగిన డిమాండ్

### -వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఆందోళనలో రైతులు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**

గత వారంలో వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో చిరు జల్లులు కురవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చేతికం దాల్సిన పంట నష్టపోవాల్సి వస్తుందేమోననని ఆందోళన చెందారు.వాతావరణ శాఖ వర్షాలు ఉన్నాయని హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రస్తుతం మండలంలో పొడి వాతావరణం నెలకొనడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. మండలం లో వ్యవసాయ బావుల వద్ద ముందస్తుగా వరి సాగు చేసిన రైతులు వరి కోతల పనుల్లో నిమగ్నమయ్యారు.22 వేల ఎకరాల్లో వరి సాగు..ఈ రబీ సీజన్‌లో వ్యవసాయ అధికారుల గణాంకాల ప్రకారం మండలంలోని 27 గ్రామాల్లో



రైతులు 22 వేల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. సాగు చేసిన పంటలు కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు.వరికోత యంత్రాలకు పెరిగిన డిమాండ్..మండలంలో రైతులు ఏకకాలంలో పంటలు సాగు చేయడంతో ఒకేసారి వరి కోతలు రావడంతో యంత్రాలు సరిపడా లేవు. దీంతో వరి కోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది.ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు...గొల్లపల్లి, చెందోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఏర్పాటు కాలేదు. దీంతో పంటలు కోసిన రైతులు మార్కెట్ లో,గ్రామాల లో రోడ్లపై పోస్తున్నారు కొంత మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి ధాన్యం అమ్ముకుంటున్నారు.

## రైతు రాజ్యంగా తీర్చిదిద్ధడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందించే మద్ధతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు దుండె రాజేందర్, బొడ్డు రవీందర్, గోవిందుల ఆనంద్, ఎపిఎం పద్మ, సిసిలు తిరుపతి, రాధిక, గ్రామస్తులు, రైతులున్నారు.

## చందుర్తి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 14 ప్రభాతవార్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను చందుర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల, లింగంపేట, సనుగుల, నర్సింగాపూర్, మూడపల్లి, మర్రిగడ్డ, జోగాపూర్, బండపల్లి, ఆశిరెడ్డిపల్లి, రామరావుపల్లి, తిమ్మాపూర్, ఎన్గల్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి,చి పటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువకులు, పోలీసులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ చెల్కల తిరుపతి, వైస్ చైర్మన్ బోజ్జ మల్లేశం, నాయకులు అల్లాడి రమేష్, నాగం కుమార్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య చిలుక పెంటయ్య, మొకిలె విజందర్, చిలుక అంజిబాబు, దుమ్మ అంజయ్య, బత్తుల కమలాకర్. పులి సత్తయ్య, వెల్పుల దేవస్వామి. నీరటి శ్రీనివాస్, చిర్రం తిరుపతి, కటకం మల్లేశం. శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దళిత, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు, ఇక్కడ ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చందుర్తి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను చందుర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల, లింగంపేట, సనుగుల, నర్సింగాపూర్, మూడపల్లి, మర్రిగడ్డ, జోగాపూర్, బండపల్లి, ఆశిరెడ్డిపల్లి, రామరావుపల్లి, తిమ్మాపూర్, ఎన్గల్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి,చి పటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువకులు, పోలీసులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ చెల్కల తిరుపతి, వైస్ చైర్మన్ బోజ్జ మల్లేశం, నాయకులు అల్లాడి రమేష్, నాగం కుమార్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య చిలుక పెంటయ్య, మొకిలె విజందర్, చిలుక అంజిబాబు, దుమ్మ అంజయ్య, బత్తుల కమలాకర్. పులి సత్తయ్య, వెల్పుల దేవస్వామి. నీరటి శ్రీనివాస్, చిర్రం తిరుపతి, కటకం మల్లేశం. శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దళిత, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు, ఇక్కడ ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమాన పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

**ముత్తారం, ప్రభాతవార్త.**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమాన పరుస్తున్నదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర సచివాలయం పక్కనే విశాలమైన ఖాళీ స్థలంలో దేశ ప్రజలు గర్వించే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, సందర్శనకు అవకాశం కల్పిస్తే, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలు సందర్శించకుండా గేట్లకు తాళాలు వేసి అంబేద్కర్‌ను అవమానపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు జై బీం అంటూ ప్రచారం చేయడం కేవలం ప్రజలను మభ్య పెట్టడమేనని ఆయన విమర్శించారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త:



ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ దార్శనికుడు, విద్యా ప్రదాత, అసమానతలు, అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి, బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నేటి యువత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని ఆయన సేవలను కొనియాడారు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప, సీఐ నీలం రవి, ఎస్సై సందీప్, కేడీసిసిబి మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రవి, నాయకులు కోలాపురం రమేష్, నర్సయ్య, అంబేద్కర్ సంఘ సభ్యులు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో మాజీ సింగల్ విండో చైర్మన్ హఠాన్మరణం

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి (55) సోమవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. కాగా లక్ష్మారెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య మంజూల, కుమారుడు భాగ్యరెడ్డి, కూతురు డాక్టర్ కీర్తన ఉన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్ ఎడ్డి, ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య, మాజీ ఎంపిపి రంగు వెంకటేశం, డాక్టర్ ఆనంద్ రెడ్డి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

### పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు రేపు వేలం

ముత్తారం, ప్రభాతవార్త:

మంథని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు రేపు ఉదయం 11గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని మంథని ఎక్సైజ్ సిఐ రాకేష్ తెలిపారు. వేలం పాట పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాలకు మంథని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని ఓదెల, కనగర్తి, పోత్కపల్లి, హరిపురం గుంపుల గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఈ దేశంలో అంటరాని తనం నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అనేది నేటి సమాజం గుర్తించాలని వారు అన్నారు ఈరోజు పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల బీసీ మైనార్టీ సామాజిక వర్గాల రిజర్వేషన్ ఫలితాలు పొందుతున్నారు అంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానేనని నేటి తరం యువత గ్రహించి రాబోయే రోజుల్లో అంబేద్కర్ యొక్క ఆలోచనలను ఆశయాలను కొనసాగిస్తూ భవిష్యత్తు తరాల ముందుకు సాగాలని కొనియాడారు ఓదెల మండల కేంద్రంలో ఎంపీ ఓ షబ్బీర్ ఖాన్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, గడిగోప్పుల సంతోష్ తోపాటు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాట్ల కుమారస్వామి, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల రాజేశం,రేగుల సదానందం,రాచర్ల ఓదెలు రాచర్ల రాకేష్, తాల్లపల్లి సునీల్ రాచర్ల ప్రభాకర్ తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు కనగర్తిలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు పోత్కపల్లి లో సింగిల్ విండో చైర్మన్



ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, రెడ్డి శ్రీనివాస్, రెడ్డి రజనీకాంత్, సిరి సేట్టి రాహుల్ వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు గుంపులలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు హరిపురం గ్రామంలో అంబేద్కర్ సంఘం నాయకులు గాజుల శివ శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

### మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్ కొనియాడారు. సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ రామచంద్రారావు, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను నిర్వహించారుఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దిన్, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దార్శనికుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్య క్షుడు ఐలి శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఆర్జీ 2 టిబిజికెఎస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బు శ్రీనివాస్ రెడ్డి, ముసుకుల అనిల్ రెడ్డి, వెంకటేష్, తిరుపతి, గెల్లు సదయ్య, బోయిన రాములు, రాకేష్, నరేష్, చౌడ శ్రీనివాస్, కమలాకర్, రమేష్, శ్రీనివాస్, మనోజ్, సంపత్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### అదుపుతప్పి ఆటో బోల్తా... 6 కూలీలకు గాయాలు

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆముదాల పల్లి గ్రామ శివారులోని సోమ వారం అదుపుతప్పి ఆటో బోల్తా పడిన సంఘటన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండ లంలోని రాజాపూర్ గ్రామానికి చెంది దినసరి కూలీలు ప్యాసింజర్ ఆటోలో వీణవంక మండలం కాపులపల్లె గ్రామానికి కూలి పనులు మొక్కజొన్న పొట్టు తీయడానికి వెళ్లి పని ముగించుకొని తిరిగి ఆటోలో వస్తుండగా శంకరపట్నం మండలం ఆముదాలపల్లి బ్రిడ్జి వద్దకు రాగానే ఆటో అదుపుతప్పి బ్రిడ్జి కిందికి దూసుకెల్లగా ఆటో నడుపుతున్న కనకం అంజయ్యతో పాటు 6 కూలీలకు గాయాలు కాగా స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR**
**O.S.No. 1328 of 2018**

**Between:**
Sama Sekhar Reddy & another ..**Plaintiffs**
**And**
D.Vishnu Vardhan Reddy & others ..**Defendants**

To,
D-1. D.Vishnu Vardhan Reddy S/o Srinivas Reddy, Aged: 48 Years, Occ: Business. R/o H.No. 12-244, P & T Colony, Medipally, Ranga Reddy District.
D-2. D. Hemalatha @ Vanitha W/o Srinivas Reddy, Aged: 45 Years, Occ: Business R/o H.No. 12-244, P & T Colony, Medipally, Ranga Reddy District
D-3. P.Harsh S/o P.Giri, Aged:38 Years, Occ: Business R/o H.No.3-12/50/a, Ganesh Nagar, Ramanthapur, Hyderabad.
(Respondents 1,2 & 3 rep by G.P.A Holder, Vatna Nishat S/o Late Bikshapathi Aged: 41 Years, R/o H.No.14- Kodanda Ram Nagar, Near Sai Baba Temple, Dilsukhnagar, Hyderabad)
D-4. K.Vijayasena Reddy S/o Rayan Reddy, Aged:61 Years, Occ: Pvt Service.
D-5. K.Radha W/o Vijayasena Reddy, Aged:53 Years, Occ: Business, R/o H.No.1-9-295/27/2/a, Vidya Nagar, Hyderabad
D-6. S.Srinivas Reddy S/o Ram Reddy, Aged:54 Years, Occ: Business R/o H.No.11-14-244, Plot no.16, Road No.1, New Haripuri Colony, Saroornagar Mandal, Ranga Reddy District.
D-7. P.Madhupal Reddy S/o P.Sanjeeva Reddy Aged:41 Years, Occ: Business R/o Plot No.80/B, Raod No.3, Green Hills Colony, Saroornagar Mandal, Ranga Reddy District.
D-8. A.Ravinder S/o. A.Dhananjeya, Aged 53 years, Occ: Business R/o. H.No.7-2-282/1, Sagar Road, Ibrahimpatnam (V) & (M), R.R.District.
D-9. K.Damodhar Reddy S/o K.Janga Reddy, Aged:68 Years, Occ: Business R/o H.No. 1-5, Choutuppal Village, Yadadri-Bhuvanagiri District.
D-10. K.Vishnu Vardhan Reddy S/o K.Yadi Reddy, Aged:52 Years, Occ: Business R/o Plot No. 45 & 46, KGR Colony, Yadava Reddy Gardens, Karmanghat, Hyderabad.
D-11. P.Bhoopal Reddy S/o P. Chandra Reddy, Aged:55 Years, Occ: Business, R/o H.No.11-13-805/1/2, Green Hills Colony, Saroornagar, Hyderabad.
D-12. P. Venkateshwarlu S/o P.Tirupathaiah, Aged:48 Years, Occ: Business R/o H.No. 17-687, B.N.R Colony, Devarakonda, Nalgonda District.
D-13. A.Sreenivas S/o. A.Dhananjeeva, Aged 47 years, Occ: Business
D-14. A.Murali S/o. A.Dhananjeeva, Aged 43 years, Occ: Business
(Both R/o. H.No.7-2-282/1, Sagar Road, Ibrahimpatnam Village & Mandal, R.R.District)
D-15. K.Mahalakshmi D/o K.Ashok Reddy, Aged:23 Years, Occ: Student R/o H.No.2-6/9A, Lakshma Reddy Colony, Uppal Village, Medchal-Malkajgiri District.
D-16. B.Sai Siddhartha S/o. late Srinivas Rao, Aged: 31 Years, Occ: Advocate, R/o. H.No.4/1/5/1, Budha Nagar Colony, Peerzadiguda Village, Medipally Mandal, Medchal Malkajgiri District.
D-17. K.Ashok Reddy S/o Late Srinivas Rao, Aged:55 Years, Occ: Business, R/o H.No.2-6/9/A, Lakshma reddy Colony, Uppal Village, Medchal-Malkajgiri District.
D-18. D.Malla Reddy S/o Raji Reddy, Aged:54 Years, Occ:Business R/o H.No.2-9-44/4, Jamikunta Village & Mandal, Karimnagar District.
D-19. Nampally Mahesh S/o Sheshaiah, Aged:43 Years, Occ: Business, R/o H.No.C-91, HUDA Colony, Besides Huda Complex, Kothapet, Saroornagar, Hyderabad.
D-20. Marupally Vijay S/o. Narsa Goud, Aged 43 years, Occ: Business, R/o. H.No.6-1-285/3 & 3/A, 2nd Floor, Srilakshmi Nilayam, Padma Rao Nagar, Hyderabad.
D-21. Y.Vinay Goud S/o. Balraj Goud, Aged: 37 Years, Occ: Business, R/o. H.No.1-55, Anand Nagar, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri District.
D-22. Keshava Ram Rajkumar S/o Anjaneyulu, Aged:41 Years, Occ: Business, R/o Flat No.101, Maa Residency, Mallapur, Medchal-Malkajgiri District.

The Defendants may please take notice that the OS. No. 1328 of 2018 on the file of the Hon'ble III Addl. District Judge, R.R District, At: L.B. Nagar filed for the Declaration and Perpetual Injunction is restored by the Hon'ble Court vide orders in I.A. No. 811 of 2021 Dated 27/01/2025 by setting aside the Dismissal Order Dated 25/02/2021 and the same is posted on 29/04/2025 at 10:30 A.M for your appearance. You may appear in person or through pleader duly instructed, failing which the proceedings shall proceed Ex-Parte.

**// BY ORDER OF THE HON'BLE COURT //**

**M/s. RAKESH SANGHI**
**K.RAMCHANDER REDDY**
Advocates,
C-308, 3 rd Floor, Upasana, 4-1-970, Ahuja Estate,
Abids, Hyderabad – 500001. **Cell: 9848128830**

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన బాటలో యువత ముందుకు సాగాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్లు అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి సర్వమత గ్రంథాలకు తన రచనల ద్వారా రాజ్యాంగంలో రక్షణ ఫలాలు అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం పలు యువజన సంఘాలు అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజం అన్నం అనిల్, పెరమళ్ళ సత్య



నారాయణ, మహిపాల్ రెడ్డి నయీమ్, నాగభూషణం, లక్ష్మీనారాయణ, బలిజ పద్మారాజరెడ్డి, గంగాధర్, భాస్కర్, కృష్ణ ప్రసాద్, సత్యనారాయణ, నరసయ్య, రంజిత్, లక్ష్మీనారాయణ, మాడవేని నరేష్,ధనుంజయ్,సత్యం సుదవేని మహేష్, నవీన్, తిరుమల వాసు, ఫహీమ్ సురేందర్, కృష్ణ, ఆయా పార్టీల కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## విశ్వ శాంతి స్కూల్లో వీడ్కోలు హంగామా

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని విశ్వ శాంతి హై స్కూల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం వెళుతున్నారని, ఇంటర్ మీడియట్ విద్య అనేది చాలా కఠినమైనదని విద్యార్థులు తల్లి దండ్రులను గురువులను గౌరవిస్తూ కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదుకోవాలని తల్లి దండ్రుల గురువుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తమకు పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ మేము ఎక్కడికి వెళ్లిన తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాల ను గురువులను మర్చిపోమని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ప్రధాన వక్త బట్టు హరి కృష్ణ,ప్రిన్సిపాల్ కిరణ్ డైరెక్టర్స్ పాలెపు రామ కృష్ణ శర్మ చీటీ సత్యంరావు, గంగిశెట్టి కృష్ణ, కటుకం రాజేష్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పోరుమల్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూఅంబేద్కర్ అందరి వాడని, అంబేద్కర్ అనే పేరు చెప్పగానే మాకేం చేయలేదు అని ఒక్క వర్గానికి పరిమితం చేస్తూ ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ లు కల్పించారని చాలా మంది అనుకుంటున్నారన్నారు. కానీ వాస్తవం ఏమిటంటే నిజాలు తెలుసుకోక కొంత మంది ఉంటే అన్ని తెలిసి తప్పుడు ప్రచారం చేసే వాళ్ళు చాలా మంది ఉన్నారన్నారు.అంబేద్కర్ అన్ని వర్గాలకు ఎస్సీ, ఎస్టీ బీసీ కులాల అందరికీ రిజర్వేషన్ కల్పించారని, అంబేద్కర్ ఒక్క ఎస్సీ ల కోసమే పోరాడారు అనేది పూర్తి అవాస్తవమన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ సంపత్, మిట్టపెల్లి భూమారెడ్డి,వొళ్లే గంగారాం బొమ్మన కపిల్, సంజీవ్, అనిరెడ్డి, తిరుపతి, పెద్దిరెడ్డి ప్రణయ్, సాంబెటి రాజు, ఐలవేని సాయికుమార్, తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు

## మురికి నీటిలోనే ప్రయాణం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి అతి సమీపంలో గ్రామం లోకి వెళ్లే ప్రధాన రహదారి మురికి కాలువ నిండిపోయి గత 20 రోజులుగా రోడ్డుపై ఏరులా పారుతున్నా గ్రామపంచాయతీ పరిపాలన అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ మురికి నీటి గుండా నడిచేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే రోడ్డుపై గత 20 రోజులుగా హనుమాన్ దీక్ష స్వాములు ఆశ్రమం నుండి హనుమాన్ మందిరానికి ఈ మురికి నీరుపై నడుచుకుంటూ ఇబ్బందులు పడుతున్నా గ్రామ పరిపాలన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మురికి కాల్వ శుభ్రం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ప్రపంచంలోని ప్రతి దేశంలో వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం భారతీయులుగా మనందరం గర్వించదగ్గ విషయ మని అన్నారు. అణచివేయబడుతున్న వర్గంలో జన్మించిన ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడుతూ దేశంలో ఉన్న అసమానతలను తొలగించాలని లక్ష్యంగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాడి దేశ ప్రజలకు ఎన్నో రకాల హక్కులు కల్పించాలని అన్నారు. దేశ ప్రజలకు భారత రాజ్యాంగాన్ని రక్షణ కవచమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల పద్మశాలి కళ్యాణ భవనంలో జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం లో వివిధ గ్రామాల నుండి వచ్చేసిన 140 మందికి డాక్టర్ ప్రభాకర్ కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 46 మందికి అత్యవసర కంటి ఆపరేషన్ నిమిత్తం ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసి లయన్స్ క్లబ్ రేకుర్తి కంటి హాస్పిటల్ కి పంపించారు. . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజేషన్ చైతన్య గ్రూప్స్ అధినేత లయన్ మేన్నేని కిరణ్ రావు, లయన్ అనుమల్ల విలాస్, లయన్ ధ్యావనపెల్లి అభిలాష్, అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, కార్యదర్శి గుండేటి గంగాధర్, క్యాషియర్ వడ్లగట్ల శంకర్, పంచాయతీ కార్యదర్శి ఇషాక్, సభ్యులు,ప్రభాకర్ రావు, కమలాకర్, రత్నాకర్ చారీ సతీష్ రావు ప్రశాంత్ రవి, శ్రీనివాస్, రాము ఆర్ఎంపీ డాక్టర్లు కృష్ణ, రాజశేఖర్, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరికీ కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన దానికి కట్టుబడి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని సన్న బియ్యం లబ్ధిదారు ద్యావన పల్లి గంగ ఇంటిలో సోమవారం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, ఏం బేరి సత్యనారాయణ, నేమూరి భూమయ్య,చిటిమెల్లి రంజిత్ గుప్తా, బొల్లె నరసయ్య,చిలువేరి విజయ్, అయిండ్ల గణేష్, తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలుపొందిన బైరీ విజయ్ ను ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాడిశెట్టి రాజేష్, పహీం, సురేందర్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయునికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** మండలంలోని సంఘం గ్రామంలో 1983 నుంచి 1991 వరకు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు గెజిటెడ్ ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన నల్ల శంకర్ కు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ శంకర్ మార్గ నిర్దేశం లో ఎంతోమంది విద్యార్థులు ఉన్న స్థానంలో స్థిరపడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో వనతడుపుల రమేష్, చిప్ప జగదీష్,ఐక్కని ధనంజయ్, భూమయ్య, శంకర్, రాజయ్య, శశిధర్, రవి తదితరులు పాల్గొన్నారు

# సమాన హక్కులు,స్వేచ్ఛ, గౌరవం కల్పించిన మహోన్నత వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా



ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు. భారతీయ సమాజంలో కూడా దళితులు, పేదలు, మహిళల కు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి గా అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, విద్య, శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయిని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమమ లో అదనపు ఎస్పి బీమ్ రావు, డిసియర్బి డిఎస్పి సురేష్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, మరియు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలే ఆయుధం

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాటి నివారణ గురించి అవగాహనను పెంపొందించేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ వారు రూపొందించిన ప్రత్యేక ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పోలీస్ ప్రదాన కార్యాలయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీ పై అవగా హన కలిగి ఉండటం అత్యంత అవసరం అని చిన్నపాటి అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులు చేయడమే ఈ వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ పోస్టర్‌లో అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో ప్రజలు అనుసరించాల్సిన చర్యలు, మరియు ఫైర్ సర్వీస్ అంబులెన్స్, సిబ్బంది సమాచారం చక్కగా చూపించబడిందని అన్నారు. ప్రజలు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆఫ్ ఓ కృష్ణకాంత్, ఎల్ ఎఫ్ రవీందర్, జి.మదు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య దంపతుల నూతన గృహ ప్రవేశా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలవాల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, చేనేత సెల్ అధ్యక్షులు కొక్కుల గణేష్,బీర్పూర్ మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు నరసింగం,మాజీ జెడ్పిటిసి సభ్యులు పాత పద్మా రమేష్,బిజెపి నాయకులు ఓగుల అజయ్, గాదాసు రాజేందర్, బద్దెల గంగారాజం, ఆడెపు రమేష్, బండారి రవి,ఉయ్యాల స్వామి, భూమేష్, మామిడిపల్లి లింగన్న, మరియు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన మోరపల్లి గ్రామస్తులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మోరపల్లి గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ శ్రీ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ బొల్లె గంగారాం బన్నీ కాషావత్తుల గంగాధర్ విజయ్ అంబేద్కర్ యువ జన సంఘసభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ కిసాన్ సంఘ్ నూతన కార్యవర్గం

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



భారతీయ కిసాన్ సంగ్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ను జాతీయ కార్యవర్గ సభ్యులు ముదిగంటి శ్రీధర్ రెడ్డి, విజయభాస్కర్ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కేంద్రంలోని గీత గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసారం భూమరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నోముల నరసింహారెడ్డి, ముద్దం గంగారెడ్డి, భూస మల్లేశ్, ఏలేటి రాజేశ్వర్, సహ కార్యదర్శులుగా చల్ల సురేందర్,గుర్రాల జలంధర్,మ్యకల మహేష్,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ మూడు సంవత్సరాల పాటు పనిచేస్తుందని ఎన్నికల పరిశీలకులు తెలిపారు కరీంనగర్ జోనల్ అధ్యక్షులు రాగుల లింగారెడ్డి,కాసిడి లక్ష్మా రెడ్డి,మిట్టపల్లి తిరుపతి రెడ్డి,అశోక్ రావు,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

# డి.ఈ.వో కేలోత్ రాము నాయక్‌కు ఘన సన్మానం

### ఆర్.యు.పి.పి.టి.జి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్

రాయికల్ ప్రభాతవార్త:



భారతమాత ముద్దుబిడ్డ, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో పదవ తరగతి స్పాట్ లో జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతన జరిగిన జయంతి ఉత్సవాల సంరర్భంగా, పదవ తలగతి స్పాట్ ఎలాంటి విజయవంతంగా నిర్వహిస్తున్న శుభ సందర్భంగా జిల్లా విద్యాధికారి కేలోత్ రాము నారక్ ను, స్పాట్ డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ కేతిరి దామోదర్ రెడ్డిలను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ వంగపల్లి సంపత్ కుమార్ లు కొండగట్టు శ్రీ హనుమాన్ కండువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ అపర మేదావి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని, చదువు అనేది మనిషిలో మంచి పరివర్తన తీసుకవస్తుందని, ఉపాధ్యాయులందరు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎసివోలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సి ఈలు, ఎఈలు, భాషోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, శ్రీనివాస్, ప్రభాకర్, శరత్, సుధాకర్, సయీద్ పాషా, అబ్దుల్ ఖదీర్, రమణాచారీ, వేణు, శ్రీధర్, రాజేంద్రప్రసాద్, రాజేశం, గంగారాజం, సంధ్యారాణీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల హనుమాజీపేట గ్రామాలలోని పెద్దమ్మ తల్లి భీమన్న దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు ఆనంద రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గంగారెడ్డి,అరె తిరుపతి అరె రవి,గంగాధర్,నరేష్,రమేష్, మధు శాంత లింగం తోట మహేష్ రాజం తదితరులు ఉన్నారు

# టిఎన్జీఓ భవన్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారత రాజ్యాంగ సృష్టి కర్త, భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా టిఎన్జీఓల సంఘ భవనం లో జిల్లా అద్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ చిత్రపతానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతులు, జాతీయ న్యాయవాది, రాజకీయ వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా. బిఆర్. అంబేద్కర్ జీవితం మనందరికీ మార్గదర్శకమని, ఆయన యొక్క ఆశయాలను మనందరం కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని, భారత జాతి నిర్మాణం లో ఆయన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శ్రీనివాస్, క్లాస్ ఫోర్ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, టిఎన్జిఒ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవిందర్, రాజేందర్, రాజేశం, మధుకర్, జితేష్, శ్యామ్, శ్రీధర్, మురళీధర్, శంకర్, గంగాధర్, మోహనదాస్, వేణుగోపాల్, సంతోష్ కుమార్, భాస్కర్, శంకర్, వేణు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

**- డివిజన్ పరిధిలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**
**-కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:





భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి పట్టణంతో పాటు, డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ పార్కులో ఎమ్మెల్యే సంజయ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వల్లేసమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని, అట్టి మహనీయుని ఆశయ సాధనకు మనమంతా పాటుపడాలని అన్నారు. అలాగే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన అందించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షతను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. అలాగే పట్టణంలోని ఆరపేట, మండలం లోని వెల్లుల్ల, జగ్గాసాగర్, మెట్ల చిట్టాపూర్, పెద్దాపూర్, ఆత్మకూర్ గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. మెటుపల్లి ఆర్టీసీ డిపోలో మేనేజర్ దేవరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆత్మకూర్ లో భారత రాజ్యాంగ పుస్తకాన్ని పంచాయతీ కార్యదర్శి మహేష్ కు అంబేద్కర్ సంఘం నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమాల్లో డిఎస్పీ రాములు, సిఐ అనిల్ కుమార్, ఎస్ ఐ కిరణ్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు మ్యాకల తుకారం, మ్యాకల హన్మాండ్లు, బత్తుల నరేష్, గోరుమంతుల సురేందర్, బత్తుల లక్ష్మణ్, లింగంపల్లి సంజీవ్, నాయకులు పుప్పాల లింబాద్రి, కొమిరెడ్డి లింగారెడ్డి, ఎండి షాకీర్, ఖుతుబొద్దీన్ పాషా, విజయ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ ,ప్రభాతవార్త:



ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వేంపేట నర్సా రెడ్డి, డైరెక్టర్లు నల్ల రాజారెడ్డి ,పుండ్రా లక్ష్మారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల పుష్ప లత , సహకార శాఖ మెట్ పల్లి అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, పాక్స్ సెక్రటరీ పాదం భూమేష్ ,మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మల్లాపూర్, ప్రభాత వార్త;



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారంపాతధారాజ్ పల్లి గ్రామం లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంటరానితనం కు వివక్షత పై అలుపెరగని పోరాటం చేసి, అసమానతలు తొలగించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప దార్శనికులని, ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తిదాత అంబేద్కర్ గారు అని కొనియాడారు... ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, పద్మశాలి మండల అధ్యక్షులు అయ్యోరి దశరథం, రొండ్ల రాజారెడ్డి, పాక్స్ డైరెక్టర్ కొత్తూరి నారాయణ, మొగిలి రాజేందర్, గోపిడి నరేష్, బోయిని హన్మాండ్లు, గంగారాం, రాజేందర్, కొత్తూరి సుధాకర్, ఆరిగడ్డి నవీన్, వెంకటేష్, ప్రవీణ్, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## హార్వెస్టర్ ఢీకొని కూలీ మృతి ఒకరికి గాయాలు

కల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



హార్వెస్టర్ ఢీకొని కూలి మృతి చెంది ఒకరికి గాయాలు కావడంతో మొట్లపల్లి గ్రామంలో విషాదం నెలకొంది భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో హార్వెస్టర్ ఢీకొని మొట్లపల్లి గ్రామానికి చెందిన దాసరి కనకమ్మ మృతి చెందగా రాగుల వసంత కాలు విరిగింది సంఘటనకు సంబంధించిన వివరాలు ప్రకారం మొట్లపల్లి గ్రామం నుండి సోమవారం వెంకట్రావుపల్లి గ్రామానికి వరి పొలంలో కల్తీ విత్తనాలు వేరడానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా వెంకట్రావుపల్లి తాటి వనం వద్ద ఆర్టీసీ బస్సు రావడంతో సైడ్ ఇవ్వడానికి హార్వెస్టర్ డ్రైవర్ డెక్కు పెట్టకొని అజాగ్రత్తగా హార్వెస్టర్ వెనుక ఉన్న ఆటోను గమనించక పోవడంతో ఆటోలో నుండి దిగిన కనకమ్మ ను హార్వెస్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది కాగా ఆమెతో ఉన్న మరో కూలి వసంతకు కాలు విరగడంతో 108 వాహనం ద్వారా చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు

## రేకొండ లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం లోని రేకొండ గ్రామానికి చెందిన రొంటాల లక్ష్మి అను మహిళ తన బంధువు హైదరాబాద్ హాస్పిటల్లో ఉండగా చూడ డానికి తన ఇంటికి తాళం వేసి వెళ్ళింది. నిన్న అనగా ఆదివారం రోజున రాత్రి దొంగలు తలుపు యొక్క తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారని, బంగారం, వెండి ఆభరణాలు అనగా, ఒక జత బంగారు చెవి రింగులు, ఒక వెండి బ్రాస్లెట్, నికర నగదు రూ 10,000 చోరీకి గురైనట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ద్వారా తెలిసిందని ఎస్సై సందేబోయిన శ్రీనివాస్ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడా మైదానం ఏర్పాటుకు భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం, వీర్లపల్లి ప్రాంత ప్రజలు మార్నింగ్ వాక్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకోవడానికి ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం క్రీడా మైదానం ఏర్పాటుకు చేపట్టిన పనులకు కాంగ్రెస్ నాయకులు కుక్కిరాల శ్రీను ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సతీష్, బోర్ల శ్రీనివాస్, కన్నూరు శంకర్, మహమ్మద్ గౌస్, కొత్తపల్లి రాజు, సొల్లు కుమార్, చంద్రగిరి మల్లేశం, లింగయ్య, పిట్టల రమేష్, శ్రీనివాస్, బొడ్డుపల్లి నాగరాజు, డీలర్ రాజేశం, పెనుకొండ వెంకటేష్, అక్బర్, చిలుముల కుమారస్వామి తదితరులున్నారు.

## భారత రత్న డా బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఏప్రిల్ 14 డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కంజనార్దన్ జగిత్యాల చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డా బి అంబేద్కర్ అందరికి సమాన హక్కుల కోసంపోరాడిన మహనీయుడు అంబేద్కర్ ఏ ఒక్క కులానికి పరిమితం కాదని అన్ని కులాలు అన్ని మతాలకు అందరి వాడు అన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధు డన్నారు. అన్నారు ఈ ఉత్సవ జయంతి కార్యక్రమం లో జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ మండల అధ్యక్షులు బొల్లి రాము మరియు పట్టణ నాయకులు హుస్సేన్ నాయకులు పొలోజీ సత్యం మధు బెక్కం ప్రవీణ్ మధు పులి శ్రీధర్ సతీష్ మరియు కార్య కర్తలు పాల్గొని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం తరుపున ఘనమైన నివాళులు అర్పించారు

## కోరుట్ల నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా భవిత రాణి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పట్టణం లో సుజిత్ రావు నివాసం లో తెలంగాణ మహిళ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షురాలుగా అందె భవిత రాణి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చెన్న మమత, నియోజకవర్గ ఉప అధ్యక్షురాలుగా పరపెల్లి రాజేశ్వరి, నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి గా అందె లలిత, నియోజకవర్గ కార్యవర్గ సభ్యురాలుగా ఎట్టెం లక్ష్మి లకు నియామకపత్రలను సోమవారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అందజేశారు మహిళ కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడుతూ దీనికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్త ఖుతబుద్దీన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ, యండి జఫర్, బైండ్ల శ్రీకాంత్, ఎట్టెం మల్లేష్, కోరే రాజ్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1లో ర్యాంక్ సాధించిన యువకున్ని అభినందించిన మంత్రి

ముత్తారం, ప్రభాతవార్త.

ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించిన ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పొన్నం భూమయ్య దేవేంద్ర దంపతుల కుమారుడు పొన్నం సురేష్‌ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా పొన్నం సురేష్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. గ్రామీణ యువత కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ నాయకులు దుండె రాజేందర్ పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు

<u>వీర్నపల్లి ప్రభాత వార్త//</u>

మండల కేంద్రంలో సోమవారం రోజు మండల అంబేద్కర్ యువజన సంఘుల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా,,బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి మండల అధికారులు ప్రజాప్రతినిధులు పూలమాలు వేసి కేక్ కట్ చేసి గౌరవ నివాళులు అర్పించారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్పూర్తితో సమాజాన్ని ముందుకు తీసుకు వెల్లి సమసమాజ నిర్మాణంలో నాయకులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ దేశాప్రగతికి ప్రతి ఒక్కరు తోడ్పాడుతూ పాటుపడాలని నాయకులు మాట్లాడారు కార్యక్రమం కార్యక్రమంలో గంగాధరి నాంపల్లి,గద్దరాశి భగవంతం మండల ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా,ఇంచార్జి ఎంపిడిఓ వాజీద్,సెస్ డైరెక్టర్ మడుగుల మల్లేశం,ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బొంగు తిరుపతి,స్థానిక ఎస్సై ఎల్లగౌడ్,పాటి దినకర్, బోయిని రవి,మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్,సామల్ల మల్లేశం, భూక్య సంతోష్ నాయక్, మదన్,లక్కం బాబు, గంగాధరి అనిల్, పసుల బాబు,భూక్య సంతోష్,పంచాయతీ కార్యదర్శి తిరుపతి, దేశరాజు కుమార్,గుగులోతు సురేష్, శ్రీరాం, రమేష్,పర్మాల మల్లేశం, సామల్ల సతీష్, మండేపల్లి



రవి,మాల సంఘం అధ్యక్షులు కరికే లింబద్రి, చిన్న రాజాం, మల్లారపు దేవయ్య, శంకర్, చంద్రయ్య జోగుల కాంతయ్య పార్టీలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామాల అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, యువకులు పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

<u>గంభీరావుపేట, ప్రభాతవార్త:</u>



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, రెవెన్యూ కార్యాలయం రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, అంబేద్కర్ సంఘ నాయకులు బరుకుటం తిరుపతి, నరేష్ వర్మ, ఇరిగి పరశురాములు, ఎర్రోళ్ల శంకర్, దోసల చంద్రం, దోషాల ఉపేందర్, చందు, సందీప్, మల్యాల రాజ్వీర్, ఎగదండి స్వామి కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు హమీద్, గంట అశోక్, పాప గారి వెంకటస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య లతోపాటు పెద్ద ఎత్తున అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం రమణీయం రాములోరి రథోత్సవం

### దారి పొడవునా కోలాటాలు నృత్యాలు

<u>గంభీరావుపేట, ప్రభాతవార్త:</u>



గోవిందా.. గోవింద.. గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండల కేంద్రంలోనిశ్రీ సీత ాం ావ ఎచ ంద్ర దస్వామి రథోత్సవం ఎ ోవ ఎవారం కమనీయ రమణీయ అత్యంత వైభవోపేతముగా జరిగింది. ఉదయం ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవం పై సీతారాం బజార్ పు రవీధుల గుండా ఊరేగింపు ని ం్వ హించారు. దారి పొడవునా కోలాటాలు నృత్యాలతో రథోత్సవం కన్నుల పండువగా సాగింది. శ్రీరామనవమి మొదలుకొని తొమ్మిది రోజులు పాటు జరిగే బ్రహ్మోత్సవాల తొమ్మిదవ రోజు స్వామివారి రథోత్సవం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు, కట్న కానుకలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం పురస్కరించుకుని ఆలయం పరిసరాల్లో పలు దుకాణాలు వెలసి జాతర సందడి నెలకొని ఉంది. రథోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీళ్లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ దగ్గర ఉండి ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు.

## సెలవు రోజు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకారణ

<u>వీర్నపల్లి ప్రభాత వార్త //</u>

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం రోజు అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది సందర్భంగా సెలవు ఉన్నప్పటికీ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించారు గ్రామీణ నిరుద్యోగ యువతను అభివృద్ధి పదం వైపు నాడిపించడనికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకారణకు చివరి తేది 14/04/25 సోమవారంతో ముగుస్తుండటంతో సోమవారం రోజు ఆన్లైన్ చేసిన దరఖాస్తులను ఈ నేల 18 వ తేది వరకు స్వీకరించడం జరుగుతుందని ఇంచార్జి ఎంపిడిఓ వాజీద్ తెలిపారు



## అంబేద్కర్ జయంతి రోజు అక్షరాభ్యాసం

<u>వీర్నపల్లి ప్రభాత వార్త //</u>



అడవి పదిర గ్రామంలోప్రపంచ మేధావి, డాక్టర్“ బీ.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అడవి పదిర గ్రామంలో జాలపల్లి సతీష్దివ్య దంపతుల కుమారుడు జాలపల్లి దేవాన్ష్ భూమా రియోలియోకి అక్షరాభ్యాసం చేయించారు,ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ మహనీయుని జయంతి రోజు అక్షరాభ్యాసం చేయించడం జ్ఞానానికి ప్రతీక అని తమ కుమారుడు అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, అంగన్వాడీ టీచర్ లక్షి ్మ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త</u>



అగ్నిమాపక వారోత్సవాలు పత్రికలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ బిగితే మహేష్ సోమవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఫైర్ సిబ్బందికి అధికారులకు సూచించారు. ఏప్రిల్ 14 19440నా ముంబయి విక్టోరియా డాకయార్డ్ లో ఒక నౌక కు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించబడుచున్నవి తెలిపారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం వారం రోజులపాటు వివిధ విన్యాసాల ద్వారా అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. సిరిసిల్ల ఎస్ఎఫ్ఓ ఎన్. నరేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మండల వాసికి ఆంధ్రలో పురస్కారం

<u>ఇల్లంతకుంట, ప్రభాతవార్త</u>



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో మండల వాసికి అరుదైన పురస్కారం లభించింది. కోనసీమ రచయితల సంఘం మరియు శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనానికి మండలములో ని ముస్కానిపే టకు చెందిన తునికి తిరుపతి ఆదివారం హాజరయ్యారు. ఆహ్వానం మేరకు కవి సమ్మేళనంలో పాల్గొని అత్యుత్తమ కవిత గానం చేసినందుకుగాను కోనసీమ జిల్లా రచయితల సంఘం శ్రీ శ్రీ కళావేదిక వారు తునికి తిరుపతికు ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ప్రాంతాల బేధం లేకుండా అత్యుత్తమ కవిత ప్రదర్శన చేసినందుకు గాను తిరుపతిని ఉగాది పురస్కారానికి ఎంపిక చేశామని శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తెలిపారు.ఉగాది పురస్కారం రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని తిరుపతి పేర్కొన్నారు.ఈ పురస్కారంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్,కొల్లి రమావతి, ఈశ్వరి భూషణం, జనార్ధన్ స్థానిక రాజకీయ నాయకుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ప్రవేట్ ఉపాధ్యాయులు గా పని చేస్తున్న తిరుపతి కి వానికేతన్ హై స్కూల్ యాజమాన్యం తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## పద్మశాలి ఉద్యోగసంఘం ఆధ్వర్యంలో మ్యాట్రిమోని ప్రారంభం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

పద్మశాలి ఉద్యోగసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మ్యాట్రిమోనిని రాష్ట్ర అధ్యక్షుడు బొద్దుల గంగయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్డీవో నక్క శ్రీనివాస్, బొద్దుల గంగయ్య పాల్గొన్నారు. ఆదివారం కరీంనగర్ లో మ్యాట్రిమోనిని ప్రారంభించి వారు మాట్లాడారు. ఆధునిక యుగంలో టెక్నాలజీ ని అందిపుచుకొని ఎక్కడి వారు అక్కడే ఉంటూ, పనులు ఒత్తిడి మూలంగా కుటుంబాల పై ద్రుష్టి పెట్టలేకపోతున్నారన్నారు. ఇప్పుడు అందరికి అందుబాటులో వాట్సాప్ వచ్చాయని అందుకే మ్యాట్రిమోనిని ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ మ్యాట్రిమోని వెబ్సైటు ద్వారా అబ్బాయి, అమ్మాయి ఫొటోస్ చూసి మంచి సంబంధాలను వెతుకొనే వెసులుబాటు కల్గుతుందాన్నారు.ప్రస్తుత పరిస్థితి ల్లో ఉద్యోగులు పనులఒత్తుడుల మూలంగా వారి పిల్లలకు తగిన సంబంధాలు వెతకలేక పోతున్నారని పేర్కొన్నారు. వారి సమయాన్ని వృధా చేయకుండా ఉండాలని మంచి ఉద్దేశంతోనే ఈ మ్యాట్రిమోనిని అందుబాటులో కి తేవటం జరిగిందన్నారు.దీంతో సంబంధాలు చూసుకోవటం సులువు అవుతుందన్నారు. అంతే కాకుండా సమయం అదా అవుతుందన్నారు.జిల్లా ఉపాధ్యక్షుడు వంగ రవీందర్, ఆర్గానైజింగ్ సెక్రటరీ తడుక సంతోష్, మంచి కట్ల రవీందర్, మహేందర్,వెంకటరత్నం, భీమేశ్వర్,రాంప్రసాద్, ప్రేమ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాంమండలం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని గజమాలతో పుష్పాలంకరణ చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక అసమానతులకు కుల వివక్షతకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటాను ఎగరవేశారని, అణగారిన కులాలు, అన్ని వర్గాలు ఆర్థిక సమానత్వముతో ఉండాలని రాజ్యాంగ రచన చేశారని కొనియాడారు. సమాజం కోసం తన కుటుంబాన్ని త్యాగం చేశారని, తన త్యాగానికి ప్రతి ఫలంగా ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, చిటుమల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ముద్రకోల రాజయ్య, తేరాల సత్యనారాయణ, పూల లచ్చిరెడ్డి, వంగర మల్లేశం, బొలుమల్ల రవీందర్, వంగ కనకయ్య, అల్లెపు జంపయ్య, ఆకవరం శివప్రసాద్, జిల్లెల్ల రమేష్, పెసరి శ్రీనివాస్,పోటు మల్లారెడ్డి, అందె పరశురాములు, బెజ్జంకి రాంబాబు, రాకం అనిల్, గడ్డం వీరస్వామి, అనువోజు బాల కృష్ణ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. సుందరగిరి, రేకొండ, నవాబుపేట, ఇందుర్తి, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి గ్రామాల్లో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

సోమవారం రోజున తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గాగిరెడ్డిపల్లి లో మండల పరిషత్ సూపరిండెంట్ ఎండీ ఖాజా మోయినుద్దీన్, ఇందుర్తి లో ఎంపీవో బండ రాజశేఖర్ రెడ్డి, ఒగులాపూర్ లో వీవో అధ్యక్షురాలు ఎంద్ర మహేశ్వరి ప్రారంభించారు.వీరు మాట్లాడుతూ తేమ 17 శాతం లోపు, తాలు, చెత్త లేకుండా చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర "ఏ" గ్రేడ్ క్వింటాలుకు రూ 2320, రూపాయలు, కామన్ గ్రేడ్ ధర క్వింటాలుకు 2300 రూపాయలు పొందాలని కోరారు. ఈసారి సన్నాలకు రూపాయలు 500 బోనస్ ధర ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తాడ స్వరూప రాణి, వ్యవసాయ అధికారి రాజుల నాయుడు, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, ఏపియం మట్టెల సంపత్, సీసీలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, గంప సంపత్ కుమార్, వివో కమిటీ మెంబర్లు, వివోఏ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వార్త కథనానికి స్పందన
## మిషన్ భగీరథ లీకేజీకి మరామ్మత్తు పనులు షురూ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు సంబందించిన వ్యవసాయ పొలం లో మిషన్ భగీరథ లీకేజి వలన గత కొద్ది రోజుల నుండి వారు






పడుతున్న ఇబ్బందులకు గాను "మిషన్ భగీరథ లీకేజికి మరామ్మత్తు చెయ్యండి "అను శీర్షికన వార్త దిన పత్రికలో ఆదివారం రోజున వచ్చిన కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది వెంటనే మరమ్మత్తు పనులు సోమవారం రోజున చేపట్టినట్లు సంబంధిత రైతులు ప్రభాత వార్త తో తెలిపి హర్షం వ్యక్తం చేశారు. సకాలంలో స్పందించిన వార్త దినపత్రిక వారికి, మిషన్ భగీరథ వారికి రైతులు బుర్ర శ్రీనివాస్, స్వామి లు కృతజ్ఞతలు తెలిపారు. గతం లో కూడా ఇదే చోట లీకేజి అయిందని, కనీసం ఇప్పుడైనా శాశ్వతంగా పూర్తి స్థాయిలో సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

## జిల్లా జైలు లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



జిల్లా జైలు లో 135వ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పర్యవేక్షణాధికారి జి. విజయ డేని అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణాధికారి విజయ్ డేనీ భారత రాజ్యాంగ నిర్మాణములో అంబేద్కర్ చేసిన కృషిని , అతని యొక్క గొప్పతనం గురించి కొనియాడారు. అందరూ రాజ్యాంగ స్ఫూర్తితో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో, జైలర్ బి. రమేష్, డిప్యూటీ జైలర్స్ ఏ శ్రీనివాసరెడ్డి ఎల్ రమేష్, అజయ్ చారి , అసిస్టెంట్ డిప్యూటీ జైలర్స్, గార్డింగ్ సిబ్బంది, ఖైదీలు అందరూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ

### -- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుందని, అంబేద్కర్ పై కాంగ్రెస్ కు కపట ప్రేమ ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన అంబేద్కర్ కు నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ... అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్ లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. కానీ బిజెపి అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించుకుందని, పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయనకు తగిన గౌరవాన్ని ఇచ్చిందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందని, రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, కార్యక్రమ కో ఆర్డినేటర్ ఆవుల సదయ్య, కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, అంకటి వాసు, గుడిపాటి కొండల్ రెడ్డి, క్యాస వెంకటేష్, పల్లె వీరయ్య, హృతిక్, బొరగాల అజయ్, అనిల్, పర్థం శ్యామ్, గంధం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి కాంగ్రెస్ లో భగ్గుమన్న విబేధాలు

### పరస్పరం చెప్పులు చూపించుకున్న నేతలు
### ఒకే వ్యక్తికి రెండు పదవులు ఎలా కొనసాగిస్తారు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం లో సోమవారం రోజున జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం సాక్షి గా కాంగ్రేస్ పార్టీ విబేధాలు భగ్గుమన్నాయి. నాయకులు చెప్పులు చూపించుకొని కొట్టుకునే స్టేజ్ వరకు చేరుకున్న దృశ్యం మండల వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. పార్టీ లో ఒకే వ్యక్తి రెండు పదవులు ఎలా అనుభవిస్తాడని, ఈ విషయం లో అధిష్టానం కూడా చూసి చూడనట్టుగా వ్యవహరించడం వలన పార్టీ లో విభేదాలు మరింత ముదిరి పాకాన పడ్డాయి. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ కోసం అందరం కష్టపడ్డప్పుడు ఒక్క వ్యక్తి మాత్రమే రెండు ఉన్నత పదవుల్లో ఎలా కొనసాగుతున్నాడని అసహనాన్ని ఏదో ఒక రకంగా పార్టీ సీనియర్ నాయకులు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇందుకు ఉదాహరణ గా సోమవారం రోజున జరిగిన చెప్పులు చూపించుకున్న సంఘటననే సాక్ష ్యంగా చూపించవచ్చు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు తాను వచ్చేంత లోపే కార్యక్రమాన్ని కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎలా ముగించేస్తారని సదరు నాయకుడు అవేశాన్ని ఆపుకోలేక ఆగ్రహన్ని ప్రదర్శించి చెప్పు తీయడంతో ఎదురుగా ఉన్న అదే పార్టీ నాయకులు కూడా చెప్పులు చూపించినట్లు తెలిసింది. ఇదే విషయమై కొంతమంది కాంగ్రేస్ పార్టీ నాయకులను ప్రభాత వార్త వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు చెప్పగనే అసలు విషయం చెప్పేశారు. ఇప్పటికే చిగురుమామిడి కాంగ్రేస్ పార్టీలో వర్గ పోరు నడుస్తుంది. మండల కేంద్రం లో కనీసం పార్టీ కార్యాలయం అయినా ఉంటే పలు ఆత్మీయ కార్యక్రమాలతో నాయకుల మధ్య మైత్రి కొనసాగేది. స్థానికంగా పార్టీ కార్యాలయం లేకపోవడం తో ఆర్టీసీ బస్టాండ్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంచుతున్న వైనం కూడా పలువురిని విస్మయానికి గురి చేస్తుంది. ఒకే వ్యక్తి రెండు పదువులు అనుభవించడం వలన పార్టీలో ఇబ్బందులు పడుతున్నామని, పార్టీలో కొనసాగాలంటే కూడా కష్టంగా ఉందని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా అధికారం లో ఉన్న కాంగ్రేస్ ప్రభుత్వం, పార్టీ కి చెందిన నాయకులు అంబేద్కర్ జయంతి కార్యక్రమం సాక్షి గా బహిరంగంగా చెప్పులు చూపించి కొట్టుకునే స్థాయి వరకు వెళ్లడం మండలం లో చర్చంశనీయంగా మారింది.

# అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకం




## అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వ పాలన

## సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు

## కరీంనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రం

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి



స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలు అందడం కోసం అనేక చట్టాలను రూపొందిస్తున్నామని తెలిపారు. సామాజిక సాధికారత దిశగా ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగానే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యువతకు వివిధ పోటీ పరీక్షల్లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సివిల్ సర్వీసెస్ లో మెయిన్స్ కి అర్హత సాధించిన వారికి లక్ష రూపాయల ఉపకార వేతనం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం గొప్ప విషయమన్నారు. భూసమస్యల పరిష్కారానికి, కబ్జాల నియంత్రణకు ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం మరో మంచి విషయమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ ల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ యువత చిన్న, మధ్యతరహ పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రచించిన అనేక పుస్తకాలను చదువుకునేందుకు, ఆయన ఆలోచనలను, బోధనలను స్మరించుకునేందుకు కరీంనగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలన్న ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆయన చూపిన బాటలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని భావితరాలు ముందుకు వెళ్లాలని సూచించారు. కుల మత వర్ణ లింగ భేదాలను చదువు ద్వారానే రూపుమాపవచ్చున్న అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో భారతదేశం పేరును నిలిచిపోయేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. భారత భవిష్యత్తును ముందుగా ఆలోచించి ఆయన రాసిన పుస్తకాలు భవిష్యత్తు తరాలకు ఎన్నో మార్గాలు చూపాయని తెలిపారు. అంబేద్కర్ లక్ష్యం ముందుకు తీసుకెళ్లేందుకు, ఎస్సీ ఎస్టీలు బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ, బీసీలు లబ్ధి పొందుతారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ 70 సంవత్సరాల తర్వాత కూడా దేశ పౌరులంతా ఐక్యంగా ఉన్నారంటే అందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలే కారణమని అన్నారు. భారతదేశానికి సరిపోయే విధంగా మంచి ఆలోచనలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ఆయన ఆలోచనలు భవిష్యత్ తరాలు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, ప్రజా సంఘాల నేతలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాబా సాహెబ్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి.....!!!

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

నవభారత వైతాళికుడు, సామాజిక సమతా స్ఫూర్తి, సమున్నత విజ్ఞాన మూర్తి, బడుగుల దీప్తి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాలు పండుగ వాతారణాన్ని సంతరించుకున్నాయి. జైభీమ్ నినాదాలతో పల్లెలు మార్మోగాయి. ఆయా చోట్ల జరిగిన ఈ వేడుకల్లో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అల్గునూరులో.....తిమ్మాపూర్ మండలం అల్గునూరులో నిర్వహించిన జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ పాదయాత్రలో మానకొండూర్ శాసనసభ్యుడా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.




**రేణిగుంట లో.....**

రేణికుంట గ్రామం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో, ఇందిరా నగర్ లో సుగుర్తి జగదీశ్వరా చారి, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కొండల్ రావు, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేశ్, బుడిగె కొండయ్య, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ఎల్క రాజు, దుర్గా ప్రసాద్, రెడ్డిగాని రాజు, రజాక్, పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, కాలువ స్వప్న, కాలువ మల్లేశం, కంది అశోక్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, కాత కొమురయ్య, ఆవుల వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ లో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

చిన్ననాటి నుండే విద్యార్థులకు విషయాలను చాలా సమగ్రంగా, సృజనాత్మకంగా తెలియపరచినట్లయితే వారికి విషయాల పట్ల పట్టు పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ భగత్ నగర్ లో గల అల్ఫోర్స్ ఇటెక్నో



పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.. విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందన్నారు. విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు వారికి ఇష్టమైన రంగాలలో సముచితంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో నిలపాలని సూచించారు. ప్రాథమిక దర్శనం ఉండే విద్యార్థుల్లో చైతన్య నింపడానికై , పై చదువుల్లో సైతం విజయం పరంపరను కొనసాగించడానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి ఆదర్శనీయమైన కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

### అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అనిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు.. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కొత్తపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందన్నారు.. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు ..



# అపరఅయోధ్యలో ఘనంగా చంద్రరథోత్సవం.. పోటెత్తిన భక్తజనం..

### హాజరైన మాజీ మంత్రి ఈటల.. రథంపై మొక్కులు చెల్లింపు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరఅయోధ్యగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా, 11వ రోజు సీతరామచంద్రస్వామి సాక్షాత్తు త్రేతాయుగంలో బ్రాహ్మణ రూపంలో వచ్చి, పుట్టుమచ్చలు కల్గిన రాములోరి ఉత్సవమూర్తులను ఆలయంలో పూజారులకు బహుకరించిన విషయం విధితమే. ప్రతియేట సాక్షాత్తు రామచంద్రప్రభు ఇచ్చిన ఉత్సవమూర్తులను, చంద్రరథోత్సవం (పెద్దరథం)పై సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించిన శ్రీ సీతారామలక్ష్మణ మూర్తులను రథంపై ఆసిన్నులను చేసి ఉంచారు. ఆదివారం రాత్రి ప్రారంభమైన పెద్ద రథోత్సవం సోమవారం సాయంత్రం 8గంటల వరకు ఆశేశంగా తరలివచ్చిన వేలాది మంది భక్తులకు రథంపై స్వామివార్లు దర్శనమిచ్చారు. రథానికి నలువైపులా స్వామివారిని దర్శించుకునే విదంగా ఆలయ పాలకవర్గం, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసారు. సప్తవర్ణాల పుష్పాలతో చంద్రరథోత్సవాన్ని దేదివ్యమానంగా అలంకరించారు. అనాధిగా రాములోరి రథంపై రామభక్తులు కొబ్బరికాయలు కొట్టి, ముడుపులు చెల్లించుకునే ఆనావాయితీ. రథంపై కొబ్బరికాయలు కొడితేనే సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలు, పిల్లపాపలు చల్లగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సీతరామచంద్రస్వామి వారిని రథంపై దర్శించుకోవడానికి చుట్టుపక్కల జిల్లాల నుండి కరీంనగర్ జిల్లా నుండి పరిసర వందలాది గ్రామాల భక్తులు రాత్రి 10 గంటల నుండి మర్నాడు రాత్రి వరకు స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కరీంనగర్, వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహారాష్ట్ర సుదూర ప్రాంతాల నుండి భక్తులు సోమవారం సాయంత్రం వరకు వాహనాలలో ఇల్లందకుంటకు తరలివచ్చి రథంపై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం 5గంటల ప్రాంతంలో రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఆయన అనుచరులు రథంపై ఉన్న రాములోరి దర్శించుకోవడానికి రావడంతో, ఆలయ పూజారులు, అధికారులు ఎంపి ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం పలికారు. రాములోరి రథంపై ఎక్కిన ఈటల రాజేందర్ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆశేశంగా తరలివచ్చిన వేలాది మంది రాములోరి భక్తులు ఎప్పుడెప్పుడా అని, ఉత్కంఠతో ఎదురుచూస్తున్న శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఉత్సవ మూర్తులు ఆసిన్నులనైన రథాన్ని భక్తులు స్వయంగా లాగుతూ తిరుమాడ వీదులలో ఊరేగింపు రెండు గంటల పాటు జరిపారు. రతంపై ఆలయ ప్రధాన పూజారులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరచార్యులు, మడికొండ నవీన్‌శర్మల ఆధ్వర్యంలో మహాపూర్ణహుతి, మహాకుంభ సంప్రోక్షణ, కంకర్యాలను ఘనంగా నిర్వహించారు. సుమారు 70వేల పైచిలుకు భక్తులు రథంపై ఆసిన్నులైన ఉన్న స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు.

**ఏసిపి శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో భారీ భద్రత ఏర్పాట్లు..**

ఈ సీతారామచంద్రస్వామి ఆలయంలో యుగయుగాలుగా బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. పలు రాష్ట్రాల భక్తులతో పాటు అనేక జిల్లాల భక్తులు ఈ ఆలయానికి తరలివస్తుంటారు. ఈ నెల 14వ తేది సోమవారం ప్రారంభమైన రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సిహెచ్ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్, హుజురాబాద్ సిఐ తిరుమల్‌గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్‌లు తోట తిరుపతి, వంద మందికిపైగా కానిస్టేబుళ్ల గట్టి భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. రథోత్సవంపై హుజురాబాద్ సివిల్‌జడ్జి పద్మశ్రీ పలు రాజకీయ పార్టీల ప్రముఖులు వ్యాపార వాణిజ్య వర్గాలు రాములోరి రథంత్సోవంలో దర్శించుకున్నారు. గతంలో కంటే ఈ యేడు భక్తులు మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామలోరి దర్శనం కోసం గంటల తరబడి బారులు తీరారు. సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్, ఆయన పాలకవర్గ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. సోమవారం రతంపై దర్శించుకున్న పాలకవర్గం, అధికారులు మూడు క్వింటాళ్ల తీపి ప్రాంగాంగణంలో ఇల్లంకుదట వాన, సీరతామర, కోవింగ, గోవింద అంటూ రామలభక్తులు భక్తి పరావశంతో నినాదాలు చేయడంతో జాతర ప్రాంగణం మారు మ్రోగిపోయింది.

**రాములోరి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తా.. ఎంపి ఈటల**

ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయంతో తనకు 25సంవత్సరాల అనుబంధం ఉందని, తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో భక్తుల అభిష్టం మేరకు తడక పందిళ్ల లేకుండా శాశ్వతమైన రేకుల షెడ్లతో వేలాది మంది భక్తులు కూర్చోనే విధంగా నిర్మించడం జరిగిందన్నారు. ఆలయ ప్రాంగణంలో బ్రాహ్మణులు ఆదేశాల మేరకు శాశ్వత మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ



రాష్ట్రంలోనే అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయం రెండోవ స్థానమని, సుదూర ప్రాంతాల నుండి ఇక్కడకి వచ్చే భక్తుల కోసం ఈ ప్రాంత వాసులకోసం శాశ్వత కాట్రేజీలు, హరిత విశ్రాంతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా నిధులు కేటాయించి, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈటల రాజేందర్ భక్తులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపి సీతారామ్‌నాయక్, పర్కాల బిజెపి నేత ఖాళీ ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి, కంకణాల రామారెడ్డి, ఎరబెల్లి సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, జేడి మల్లేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ప్రవీణ్, నిరుపరాణిలతో పాటు వందలాది బిజెపి శ్రేణులు ఉన్నారు.



హుజూరాబాద వార్త



# చెల్పూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

### జ్యోతిరావుపూలే విగ్రహప్రతిష్ఠకు భూమిపూజ..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయితీలో అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజకీయ పార్టీల నేతలు, అంబేద్కర్ సంఘాల నాయకులు మాజీ సర్పంచ్ ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, పోలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్ గౌడ్, కొడిగూటి ప్రవీణ్, అంబాల కుమారాస్వామి, మాట్ల రమేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆకినపల్లి శిరిష ప్రవీణ్, పంజాల సదానందం, సమ్మెట సంపత్, పంజాల లక్ష్మిలు మహిళాలతో కలిసి వచ్చి అంబేద్కర్ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు 10కిలోల కేకు కట్ చేసి అందరికి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలించిందని, అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో సముచిత స్థానం కల్పిస్తూ, ఆ మహానీయుడు లిఖించిన రాజ్యాంగం మనకు దిక్సూచిగా మారిందన్నారు. అనంతరం చెల్పూర్ గ్రామపంచాయితీ ఎదురుగా ఉన్న చావలి కూడలిలో అణగారిన ప్రజల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే విగ్రహ ప్రతిష్టాపన కోసం ఆకినపల్లి శిరిష ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, నాయకులు భూమిపూజచేసారు. ఈ కార్యక్రమంలో పంజాల కృష్ణమూర్తి, ఆకినపల్లి వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, బస్మాంగి శంకరయ్య, మండల సాయిబాబా, రమేష్, భిక్షపతి, అశోక్, భాస్కర్, సుదమోహన్, రాజు, నరేందర్, రఘు, ఆకాష్, ప్రవీణ్, తరుణ్‌లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుపై సంబరాలు...

మానకొండూర్, ప్రభాతవార్త,

ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసినందున సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో మాదిగ జాతి బిడ్డలు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేయడం, మాదిగ జాతి బిడ్డల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారి కలలను ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మంద కృష్ణ మాదిగ, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సోదరులు గసిగంటి సంపత్, కొండ్రా శంకర్, రొడ్డ అంజయ్య, వెంకటస్వామి, రామగిరి అంజయ్య, రొడ్డ రమేష్, రొడ్డ ప్రకాష్, గసికంటి తిరుపతి, చందు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.. అణగారిన ప్రజలకు బాసటగా నిలుద్దాం..

### 134వ జయంతి వేడుకల్లో.. పలు పార్టీల నేతల పిలుపు..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పట్టణ మున్సిపాలిటీల కమీషనర్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాల వేదికలను సర్వంగా సుందర ంగా అలంకరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్య, మాజీ తాజా మున్సిపల్ చైర్మన్‌లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక, పోడేటి రామస్వామి, శీలం శ్రీనివాస్‌లు మాట్లాడుతూ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని తన బృందంతో కలిసి రచించి, ఎలా ప్రజాస్వామ్యంలో మసలుకోవాలో.. శాసనం ద్వారా ఇచ్చిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయుని ఆశయాలను కడదాక కొనసాగించాలని అధికారులు, నాయకులు జయంతి సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారిందని, ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉశ్వస, నిశ్వాసలాంటిదని, దానిని కాపాడుకోవల్సి బాధ్యత ప్రతి భారతీయునిపై ఉందని నేతలు అన్నారు. మున్సిపల్ తాజా మాజీ చైర్మన్లు రాజేశ్వర్‌రావు, గందె రాధికలు మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులతో పాటు దేశంలో పౌరునిగా జీవించడానికి మనోధైర్యాన్ని నూరిపోసాడని, ఆయన 140కోట్ల భారతీయులకు ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను కొనసాగించాలని వారు పేర్కొన్నారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతో పాటు హుజురాబాద్ డివిజన్‌లోని అన్ని మండలాలలో, అనేక గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను సర్వంగా సుందరంగా అలంకరించి, ఆ మహనీయునికి అంబేద్కర్ సంఘాలు, ఆదర్శ అంబేద్కర్ సంఘాల నాయకులు ఉత్సాహంతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జమ్మికుంటలో సింగిల్‌విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, టంగుటూరి రాజ్‌కుమార్‌లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, పలు రాజకీయ పార్టీల నాయకులు గూడెపు సారంగపాణి, పొనగంటి మల్లయ్య, ఆకుల రాజేందర్, మారపెల్లి భిక్షపతి, సుంకరి రమేష్, పాతకాల అనిల్, పాత సత్యం, జేడి మల్లేష్, కొలకాని రాజు, పొనగంటి సారంగం, సాయిని రవి, శ్రీపతి నరేష్, గాజుల భాస్కర్, మొలుగూరి మొగిలయ్య, పూదరి రేణుక శివకుమార్, మున్సిపల్ అధికారులు రాజిరెడ్డి, ఎతు నరేష్, భాస్కర్, వాణి, సదానందం, యండిపాషాలతో పాటు పలువురు పాల్గొన్నారు.







# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**-రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సంఘాల నాయకులతో, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలుకు జీఓ జారీ చేసిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న కూడలిని మరింతగా అభివృద్ధి చేసి వాటికి అంబేద్కర్ కూడలిగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చేతి ధర్మయ్య, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, అంబేద్కర్ సంఘం నాయకులు కలవల శ్రీనివాస్, న్యాతరి శ్రీనివాస్, చిలుక సతీష్, ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు బాలాజీ రావు, పారుపల్లి గుణపతి, సూర శ్యాం, తిప్పారపు దయాకర్ , బిజెపి నాయకులు సంజీవరెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, వివిధ సంఘాలకు చెందిన నాయకులు, అధికారులు, మాజీ కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పోలీస్ శాఖలో గత 41 సంవత్సరాలుగా హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన జి.రాజలింగును రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా!! సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న జి.రాజలింగుకు సిపి అంబర్ కిషోర్ ఝా పూలమాల వేసి, శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ఆర్ఐ హోంగార్డ్స్ వామన మూర్తి తదితరులున్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
**-సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా జరిగాయి. సింగరేణి ఆర్జీ 1 యాజమాన్యం ఆధ్వర్యంలో డిజిఎం పర్సనల్ డి.కిరణ్‌బాబు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యేమక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి జిఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిఎం కార్యాలయ ఆవరణలోని అంబే ద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించి, జెండా ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, సిఎంఓఏఐ ప్రెసి డెంట్ దామోదర్ రావు, ఎస్సీ లైజన్ ఆఫీ సర్ దొంత వెంకటేశ్వర్లు, ఎస్టీ లైజన్ ఆఫీసర్ తేజావత్ సురేష్, ఎస్సీ, బిసి లైజన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సెంట్రల్ ఉపాధ్యక్షులు జనగామ నర్సయ్య, సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఆరెపల్లి హరీష్, జైపాల్ జాదవ్, తిరుపతి, బిసి అసోసియేషన్ ప్రెసిడెంట్ వసంత్ కుమార్, బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, ఇన్‌ఛార్జ్ ఎస్ఓటూజిఎం సాయి ప్రసాద్, ఇతర అధికారులు ఎసిఎంఓ డాక్టర్ అంబికా, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు తదితరులున్నారు. ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఓఅం డ్ఎం అలోక్ కుమార్ త్రిపాఠి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ ఏజిఎం బిజయ్ కుమార్ సిక్దర్, ఎన్‌బిసి మెంబర్ బాబర్ సలీం పాషా, ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ నాయకులు, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ మెంబర్స్, ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్ సిఎల్)లో సైట్ ఇన్‌ఛార్జి, సిజిఎం ఉదయ్ రాజహంస అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఎఫ్ సిఎల్ అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్.బీ.ఆర్ అంబేద్కర్ జయంతి

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

జూలపల్లి,ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్!! 134 వ జయంతి అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జూలపల్లి మండల కేంద్రంలో, తెలుకుంట గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్!! విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా!! పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు మాట్లాడుతూ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని 134 దేశాల్లో ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. ఊరు ఊరు వాడవాడల్లో ఆ మహనీయుని జయంతిని ఉత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. అంబేద్కర్ కు కులం, మతం లేదని స్వాతంత్ర సమరయోధులు కలిసి కులాలు మతాలు వర్గాలు కలగలిపిన దేశం కమిటీ వేసి తనకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. అప్పుడు రచించిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని అన్ని కులాల వర్గాల కోసం రాజ్యాంగం రచించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మానుమండ్ల సంపత్, మోదంపెల్లి భూమయ్య, పుల్లూరి వేణుగోపాల్ రావు, మొగురం రమేష్, ధారబోయిన నరసింహం యాదవ్, దండే వెంకటేశం, కొమ్ము పోచాలు, బండి స్వామి, శ్రీనివాస్, పొట్టాల మల్లేశం, కొండ్రు సంతోష్, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతకుంవాడవాడలా అంబేద్కర్‌కు ఘన నివాళులు

ప్రభాతవార్త - ఎలిగేడు :



రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబ ేద్కర్ ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎలిగేడు మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అంబేద్కర్ జయంతోత్సవాల చైర్మన్ కవ్వంపల్లి చంద్రయ్య జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజ నరసయ్యలతో పాటు దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మండలంలోని ధూళికట్ట సర్వాపూర్ ముప్పిరి తోట సుల్తాన్పూర్ రాములపల్లి ఎంపీడీవో ఆలయంలో ఎంపీడీవో భాస్కరరావు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యద ర్శులు అంబేద్కర్ చిత్రప టానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత కుంట మాట్లాడుతూ నిమ్న వర్గాల హక్కుల కోసం బ్రాహ్మణీయ సమాజం నుండి ఎన్నో అడ్డంకులు అవమానాలు

## డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

ఎదుర్కొని సమాజంలో బహుజన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ అంబేద్కర్ అన్నారు అంబేద్కర్ ఆశయాలు కొనసాగించినప్పుడే వారికి మనము నిజమైన నివాళులు అర్పించినట్లని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు బూర్ల సత్యం కవ్వంపల్లి కొండయ్య కల్వల విజయ్ చందర్ కల్వల లక్ష్మయ్య కాంపల్లి మోహన్ కాంపల్లి ప్రసాద్ వెంకటేష్ గౌడ్ రియాజ్ కల్వల పద్మ కలువల ప్రతిభ కలువల విమల బానపల్లి వినోద్ బానంపెల్లి శ్రీనివాస్ లతాపాటు దళిత నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

కాలనీలో ఘనంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ముందుగా పంచశీల జెండాను ఆవిష్కరించిన, అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన సుందరీకరణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రెస్క్యూ జిఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ప్రతినిధి పాల నరేష్, ఎజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, నరేష్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి, ఎస్సీ లైజనింగ్ అధికారి ఎస్.అనిల్ కుమార్, నాయకులు పెరుక మొగిలి, బొక్కల శ్రీనివాస్, ఎస్.పోచయ్య, బి.శంకర్ నాయక్, దుర్గా ప్రసాద్, అజ్మీరా కిషోర్ తదితరులున్నారు. అదేవిధంగా ఓసిపి 1 సైట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఓసిపి 1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ హాజరై పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మెనేజర్ రమేష్, ఐఎన్‌టియుసి నుండి సెంట్రల్ సెక్రటరీ గద్దం తిరుపతి యాదవ్, ఫిట్ సెక్రటరీ వెంకటస్వామి, ఏఐటియుసి నుంచి ఫిట్ సెక్రటరీ తిరుపతి రావు, సిఎంఓ నాయకుడు మధు తదితరులున్నారు. ఎస్అండ్‌పిసిలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ ఆరుకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ బొక్కల శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. నాయకులు మార్కండేయ, ఎ.నర్సయ్య, నీలం రవి, పానుగంటి రాజలింగం, నల్లం శ్రీని వాస్, ఈ.మహేందర్, సంతోష్ తదితరులున్నారు.



# చొప్పదండి వార్త



## భూ సమస్యల పరిష్కారం కోసమే భారతి పోర్టల్ : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భారతి పోర్టల్ ను ఆవిష్కరించిందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని రైతు వేదిక లో ముఖ్యమంత్రి భూభారతి పోర్టల్ ను ఆవిష్కరణ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షి ంచి ఆయన మాట్లాడారు గత ప్రభుత్వంలో రైతులు ధరణితో ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని అన్నారు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో భూభారతి పోర్టల్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు భూ సమస్యలను పరిష్కరించే దిశగానే దీనిని ఏర్పాటు చేశారని అతి త్వరలో రాష్ట్రమంతా విస్తరింప చేస్తారని తెలిపారు భూ సమస్యలు ఎదుర్కొనే వారికి ఇది సులభతరంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కొండగట్టు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రియదర్శిని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం పలువురు కాంగ్రెస్ నాయకులు రైతులు అధికారులు పాల్గొన్నారు

## అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి సబ్బండ వర్ణాల నాయకుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవంలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు ఆనాటి సమాజంలో తన చిన్నతనంలో వివక్షతకు అవమానాలకు గురైనప్పటికీ చదువును మాత్రం విడలేదని వాటన్నిటికీ పరిష్కారం చదువు ఒకటే అని నమ్మి ఆయన విద్యారంగంలో రాణించారని అన్నారు ఆనాడు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని ఎన్ని అడ్డంకులు వచ్చిన అవమానాలు ఎదురైన కొలంబియా లండన్ దేశాలలో చదువుకొని ప్రపంచంలోనే అత్యున్నత వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడు అంబేద్కర్ అని అన్నారు కానీ ఆయనను ఒక జాతికో కులానికి పరిమితం చేయాలని చూడడం బాధాకరమన్నారు ఆయన సబ్బండ వర్ణాల అందరి నాయకుడని గుర్తు చేశారు ఆయన ఆర్థికవేత్త విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రపంచంలోనే గొప్ప వ్యక్తులలో ఆయన ఒకరిని ఆయన సేవలను కొనియాడారు దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని దళితులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కొండగట్టు దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లాప్రధాన కార్యదర్శి పెరుమండ్లగంగయ్య గౌడ్ కొట్టే అశోక్ బత్తుల లక్ష్మీ  ్మనారాయణ ముద్దం తిరుపతి గౌడ్ సముద్రాల అంజయ్య ఉత్సవ కమిటీ అరవింద్ కడారి గంగరాజు కడారి శంకర్ పెద్దల్లి శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు దళితులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

## మల్యాల లో ఘనంగా అంబేద్కర్ జయంతి

### బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి ని సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అంతకుముందు ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ, కుల మతాలకతీతంగా ప్రజలకు రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ఆశయాలను నెర వేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మ్యాక లక్ష ్మణ్, ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, మల్యాల సీఐ నీలం రవి, కాంగ్రెస్ నాయకులు దారం ఆది రెడ్డి, ఆనంద రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, మాజీ జడ్పిటీసీ శోభారాణి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెలమ లక్ష్మారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష ్మణాచారి, నాగులపేట సంజీవ్, నక్క అనిల్ , తాళ్ళ హరినాథ్ మిలిటరీ శ్రీనివాస్, జలంధర్, సంజీవ్, అనిల్,సాయినాథ్, పాల్గొన్నారు,

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెపూరి సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ భారతరత్నతో సత్కరించింది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని దళితుల పట్ల పథకాల రూపంలో అనేక నూతన ఉరవడికి దళిత అభ్యున్నతికి అనేక పథకాలను రచించడం జరిగిందన్నారు . ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండకపోయేది అని బాబాసాహెబ్ పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన  సేవలను గుర్తు తెచ్చుకున్నారు దేశంలోని మధ్యతరగతి ప్రజలలో పేద ప్రజలలో ఉన్నటువంటి మెజారిటీ ప్రజలు దళితులకు మహిళలకు బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ,నాయకులు మంచి కట్ల మల్లేష్ , జిట్టా కుమార్, చల్లా అనూష్, వద్లూరి సుధాకర్, శులువ సంతోష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు

## గీర్వాణి లోఅంబేద్కర్ జయంతి వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యా లయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ భారతదేశపు మొట్టమొదటి న్యాయవాదని, ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ శాస్త్రవేత్తని, మన దేశానికి స్వాతంత్రం వచ్చాక అంబేద్కర్ మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారని, ఇతను అంటరానితనం, దళిత కుల,మత వర్గ ,వర్ణ భేదాలు ఉండొద్దని ,అందరూ సమానమేనని కుల నిర్మూలన కోసం ఎంతగానో శ్రమించి, ప్రత్యేకంగా రాజ్యాంగాన్ని రూపొందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యా యులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ ,సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ గారు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కొండగట్టు జయంతి ఉత్సవాల ఆదాయం రూ కోటి 67 లక్షలు

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 11 నుండి 13 వరకు జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రూ, ఒక కోటి 67 లక్షల 73 వేల 800ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు, ఇందులో లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా 81 లక్షల 74600, పులిహోర అమ్మకం ద్వారా రూ,15 లక్షల 42200,దీక్ష విరమణ టికెట్ల ద్వారా రూ,40లక్షల 17500, కేశఖండనం టికెట్ల ద్వారా రూ,11 లక్షల 78000, శీఘ్ర దర్శనం రూ,18 లక్షల 61500ఆదాయం సమకూరినట్లు వివరించారు, అయితే గత సంవత్సరం కంటే ఈసారి రూ, 17 లక్షల ,68,265 ఆదాయం పెరిగినట్లు తెలిపారు, కాగా, ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

## శ్రీ చైతన్య కళాశాలలో ఈనెల 17న జాబ్ మేళా

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈనెల 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ తెలిపారు ఈ జాబు మేళాలో గత సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఎంపీసీ బైపిసి లో 60 శాతం పూర్తి రాజా సాధించిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు ఈ నెల 17న ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు కళాశాలకు ఎస్ఎస్సి ఇంటర్ ఆధార్ కార్డ్ తదితర సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు ఎం ఎస్ ఎన్ ఫార్మసిటికల్ కంపెనీలో ఉద్యోగంతో పాటు ఉచితంగా డిగ్రీ చదివే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

గంగాధర..ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం గర్శకుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ గారికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విగ్రహ దాత కల్వకోట సవితా దేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా పని చేశారు మరియు ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహా మేధావి బహు ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దాసరి జోన్స్. గ్రామ కార్యదర్శి తిరుపతి. రమేష్. బి ఆర్ఎస్ నాయకులు రమేష్. అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## నిరుపేద జర్నలిస్టుకు ఆర్థిక చేయూత

**చొప్పదండి ప్రభాతవార్త,**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సందర్భంగా చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ వాది, దళిత జర్నలిస్ట్ బండారి శంకర్ అనారోగ్యంగా ఉన్నారని తెలుసుకొని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష ్మణ్, బండారి ఆంజనేయులు, కళ్లెం రాజు, పిట్టల లక్ష ్మణ్, లింగంపల్లి రవికుమార్, కడారి లింగం, వెదిర అరవింద్, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు



# రైతును రారాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



రైతును రారాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం రామరావు పల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను మహిళలకే కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు, కొనుగోలు చేసిన ధాన్యం తరలించడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని రైతులెవరు అధైర్య పడవద్దు అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సింగిల్ విండో సీఈవో శ్రీ వర్ధన్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, మ్యాకల గణేష్, అజయ్ రెడ్డి, నాగిరెడ్డి, బీరయ్య, రంజిత్, రామిని సాయి, అజయ్, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారులు, సింగిల్ వండర్స్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు భూ సమస్యలు లేకుండా ఉండేందుకు భూ భారతి పోర్టల్

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:



రైతులకు భూ సమస్యలు లేకుండా ఉండేందుకు భూ భారతి పోర్టల్ ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి పోర్టల్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా రుద్రంగి మండల కేంద్రం లోని రైతు వేదికలో వీడియో కాన్ఫిరెన్స్ లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మాట్లాడుతూ రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకువచ్చిన భూ భారతి చట్టం తీసుకురావడం అభినందనీయం అన్నారు .గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని.. భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కేవలం వారి స్వంత అవసరాల కోసమే ధరణి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. కానీ అనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నేడు భూ భారతి చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎస్పై సిరిసిల్ల అశోక్, ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, నాయకులు గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్, సామ మోహన్ రెడ్డి, తర్రె లింగం, ఎర్రం గంగనర్స య్య , బైరా గంగ మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్న ఆలయాన్ని దర్శించిన హైకోర్టుల జస్టిస్‌లు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను ఎపి హైకోర్టు జస్టిస్ ఎ.హరి హర నంద శర్మ, రాజస్థాన్ హైకోర్టు జస్టిస్ ఎం.లక్ష్మణ్‌తో కలిసి తెలంగాణ హైకోర్టు జస్టిస్ ఎస్.తుకరాంజీ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో న్యాయమూర్తులకు ఆలయ ఈవో కె.వినోద్ శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారివెంట జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, తహశీల్దార్ కె.విజయ ప్రకాష్ రావు, ప్రొటోకాల్ ఎఈఓ జి.అశోక్ కుమార్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతాచార్యులు, ఆలయ సిబ్బంది, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## హనుమాన్ దేవాలయంలో యంత్ర ప్రతిష్టాపన

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని కొండాపూర్ హనుమాన్ తండాలో హనుమాన్ దేవాలయం నిర్మాణంలో భాగంగా యంత్ర ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు కొంచకంటి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం జరిగింది. యంత్ర ప్రతిష్ట మహోత్సవంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం చేపట్టారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఆదర్శప్రాయుడు భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని పలువురు వక్తలు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ని కొనరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించి, గొప్ప మేధావిగా, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండటానికి కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార క్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కులేరి చంద్రయ్య, మాల మహానాడు మండల అధ్యక్షుడు మాందాల శ్రీనివాస్, ఎంపిడిఒ శంకర్ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు యాస శంకరయ్య, ప్రధాన కార్యదర్శి మాందాల సంజీవ్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బత్తుల దీపక్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు, అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మహంకాళి శంకర్, ఉపాధ్యక్షులు కుమ్మరి దయాకర్ సంఘం సభ్యులు బింగి స్వామి, గసికంటి శశి, గసగంటి రాజు, మహంకాళి లచ్చయ్య, మల్యాల గంగనర్సయ్య, కుమ్మరి చిరంజీవి, కుమ్మరి ఆశయ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు కటకం మల్లేశం, న్యాత దాసు, కొండ లక్ష్మణ్ గౌడ్, ఎండి అజీమ్, కటకం చంద్రయ్య, డాక్టర్ సత్తన్న, బుర్ర వెంకటి గౌడ్, గడ్డం అనిల్ తో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శి రాందాస్ . దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ఐ అశోక్ పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం గర్వించదగ్గ వ్యక్తి బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగ సృష్టికర్తగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డా. బీఆర్ అంబేద్కర్ ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. భారతీయులకు స్వేచ్ఛ సమానత్వంతో పాటు ఓటుహక్కును కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్

చందుర్తి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో సోమవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చేలుకల తిరుపతి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**





మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు. మంథని మండలంలోని పలు గ్రామాల నుంచి మాల మహానాడు సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంథని పట్టణంలోని మాల మాహానాడు భవనం నుంచి ర్యాలీగా బయలుదేరి మంథని పురవీధుల నుండి నృత్యాలు చేసుకుంటూ జై భీమ్, జై మాల, అనే నినానాలతో మంథని పట్టణం మార్మోగింది. అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి పౌరుడు నడుచుకోవాలని అన్నాడు. అనంతరం మాల మహానాడు సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు న్యాయం చేశాడని కొనియాడారు. మహిళలు, మాల సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు నూకల బాణయ్య, నూకల శంకర్, జంజర్లరాజు, ఆర్లబాపు, రాదండి శంకర్, అప్పల పోచమల్లు, జంజర్ల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, ఆర్లనాగరాజు, ఎరుకల ప్రవీణ్, కరెంగుల తిరుపతి, బడికల నర్సయ్య, ఎరుకల వెంకటి, ఎరుకల మధు, మాల మహానాడు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయులను అర్థం చేసుకోకపోతే మోసపోతూనే ఉంటాం

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మహనీయులను అర్థం చేసుకోకపోతే మోసపోతూనే ఉంటాం అని బారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా మంథని పట్టణంలోని రాజగృహ నుంచి మహనీయుల స్పూర్తి దీక్షాపరులతో కలిసి ఆయన అంబేద్కర్ శోభాయాత్రను ప్రారంభించారు. ప్రధాన చౌరస్తా, అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్, బుద్దుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే తన తల్లిని కోల్పోయినా బారత రాజ్యాంగం, మహనీయుల గురించి చెప్పుకునే అవకాశం లభించడం అదృష్టమని, ఆ తల్లి జన్మనివ్వడం మూలంగానే ఈ అవకాశం దొరికిందన్నారు. అయితే అంబేద్కర్ కొందరికే పరిమితమని చెప్పిన వాళ్లకు ఈనాడు అంబేద్కర్ అందరివాడని అర్థం అవుతుందన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకుని తిరుగుతాండ్లని, అంబేద్కర్ పేరు తీసుకోకపోతే కాంగ్రెస్సోళ్లు మన దేవుడి ఫోటోలు పట్టుకునే వారే కాదన్నారు. తాము చెప్పే వరకు అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేయని కాంగ్రెస్ నాయకులు ఈనాడు జయంతి వేడుకలు జరుపుతాండ్లని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు చేసి ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావని, ఇంకా మంథనిలాంటి పట్టణాల్లో గుడిసెల్లో మన వర్గాలు ఉండటానికి కారణం ఎవరని ఆలోచించాలన్నారు. రక్తాన్ని ధారపోసి రెండేళ్ల కష్టపడి తన పిల్లలను సైతం వదులుకుని రాజ్యాంగం రచిస్తే ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్‌ను గుర్తించలేదని, కనీసం బారతరత్న ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తే ఓడించారని, ఆయన గెలిచిన ప్రాంతాన్ని దేశంలో లేకుండా చేశారని ఆయన వివరించారు. అన్ని వర్గాలకు ఓటు హక్కు ఉండాలని పోరాడి అందించిన ఓటు విలువ మనకు అర్థం కావడం లేదని, ఓటు విలువను కాంగ్రెస్సోళ్లు మాత్రం అర్థం చేసుకున్నారని అన్నారు. మహిళలకు రూ2500లు నగదును అందిస్తున్నామని చెప్పారని కానీ ఏ ఒక్కరికి 25పైసలు కూడా ఇవ్వలేదని, అంటే ప్రజలు అర్థం చేసుకునే పరిస్థితిలో లేరని వారి ఆలోచన అని అన్నారు. మహనీయుల గురించి మనం అర్థం చేసుకోకపోతే మోసపోతూనే ఉంటామని, మోసం చేసేటోళ్లు అలసిపోరని మోసం చేస్తూనే ఉంటారని అన్నారు. మనలో కొంత చైతన్యం కన్పించడంతో మన దేవుడైన అంబేద్కర్‌ను పూజించకతప్పడం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఆనాడు దేశంలో ఎక్కడా లేని విధంగా 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని ఇబ్బందులు పెట్టినా తనను అంతం చేయాలని చూసినా ప్రజల కోసం చివరి రక్తపు బొట్టు వరకు కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మహనీయుల స్పూర్తి దీక్ష 15మందితో ప్రారంభమై ఈ ఏడాది 45మందికి చేరిందని, అగ్రవర్ణాల్లోని నాయకులు సైతం దీక్ష తీసుకోవడం అంటే అంబేద్కర్‌ను అర్థం చేసుకున్నారనే సందేశం ఉందని, వచ్చే ఏడాది దీక్షాపరుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ నివాసంలో దీక్షాపరులతో కలిసి ఆయన సహపంక్తి బోజనం చేశారు.

# మంత్రికి కుంభమేళా బాధితున్ని పరామర్శించే తీరిక లేదా?

**రామగిరి ప్రభాతవార్త:**

కుంభమేళంలో జరిగిన మహా జాతరలో ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ళ విజయ్ కుమార్ ను పరామర్శించడానికి మంత్రికి తీరిక లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కరడుగట్టిన కాంగ్రెస్ కుటుంబానికి చెందిన విజయ్ ప్రమాదపు సంఘటన జరిగి దాదాపు 45 రోజులు అయినప్పటికీ నెలరోజులు కరీంనగర్ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేసుకొని ఇంటి వద్దనే ఎటు కదలలేని పరిస్థితిలో ఉన్నా ఆ బాధితున్ని పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని కల్పించే ప్రయత్నం చేయకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పోనీ గ్రామానికి రానంత బిజీగా ఉన్నాడా అంటే అదీ లేదు. సోమవారం గ్రామానికి వచ్చి పరామర్శల్లో పాల్గొన్న మంత్రి విజయ్ ని మాత్రం కన్నెత్తి చూడలేదు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమయంలో కనీసం ఫోన్లో పరామర్శించలేదు కానీ ప్రయాగ్ రాజ్ ప్రమాద బాదితులకు వైద్య సహాయం అందించేందుకు ప్రత్యేక ప్రత్యేక బృందాలను పంపినట్లు కాంగ్రెస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. ఒక కాంగ్రెస్ కుటుంబానికి సంబందించిన యువకుని విషయంలోనే మంత్రి శ్రీధర్ బాబు ఈవిధంగా వ్యవహారిస్తే ఇక సామాన్యుల పట్ల ఆయన స్పందన ఏవిధంగా ఉంటుందో అని స్థానికులు వాపోతున్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:**

భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి ఎంపిడిఓ సురేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వక భారత రాజ్యాంగం రూపొందించడంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఎంతో కీలక పాత్ర పోషించారని, బడుగు, బలహీన వర్గాలకు అభ్యున్నతికి, అన్ని వర్గాలకు సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగంలో పొందుపరచారని, ఇప్పుడు మనం అనుభవించే అనేక హక్కులు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ దూరదృష్టితో ఆలోచించి అప్పుడు రాజ్యంగంలో రచించినవేనని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ గోవర్ధన్, సూపరింటెండెంట్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# మంథని వార్త

## మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గొర్రెంకల సురేష్ కు సన్మానం

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రజాగాయకుడు గొర్రెంకల సురేష్ కు అంబేద్కర్ జయంతి సందర్భంగా జయహో జయహో బాబా అంబేద్కరుడా మా దళిత జాతి పొద్దుల్లో భాస్కరుడా అనే పాటను యూట్యూబ్ లో విడుదల చేసి ఆలపించినందుకు గాను మాల మహానాడు మలాల ఐక్య వేదిక, తెలంగాణ ఎంప్లాయిస్ ఆఫ్ మాల మంథని ఆధ్వర్యంలో అభినందనలు తెలిపి సన్మానించి సత్కరించారు. ఈ సన్మానానికి సత్కారానికి ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఇంకా అనేక పాటలు రాసి పాడి ఈ సమాజానికి అందిస్తానని సన్మానం చేసిన వారికి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పెద్ద ఎత్తున అభినందనలు కురిపించారు. ప్రజా గాయకుడు గొర్రెంకల సురేష్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.

## రెడ్డి చెరువు భూముల్లో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

**నీలి రంగు జెండాను ఆవిష్కరించిన కాకర్లపల్లి గ్రామ దళితులు**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



రెడ్డి చెరువు భూముల్లో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో రెడ్డి చెరువు భూములను సాధించుకుంటామని కాకర్లపల్లి గ్రామ దళితులు అన్నారు రెడ్డి చెరువు ప్రభుత్వ భూమిలో కాకర్లపల్లి గ్రామ దళితుల ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను నిర్వహించారు. మొదటగా రెడ్డి చెరువులో నీలి రంగు జెండాను ఆవిష్కరించి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులార్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష పైన సామాజిక అణచివేతలపై అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. దేశంలో సమానత్వం కావాలని పిలుపునిచ్చారు. భూ సంస్కరణలను పటిష్టంగా అమలు చేస్తేనే దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనతో రెడ్డి చెరువు భూములను సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయతో పాటు కాకర్లపల్లి గ్రామ దళితులు గుండారపు శ్రీనివాస్, బూడిద రమేష్, బొసెల్లి శంకర్, బూడిద రవీందర్, మంథని సాగర్, మంథని అశోక్, మంథని సమ్మయ్య, బూడిద రాజేందర్, బొసెల్లి మోనిక, రాజమ్మ, మంథని లక్షి ్మ, బోసెల్లి స్వరూప, బూడిద కావ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**వర్ణ నిర్మూలన జాతీయ కన్వీనర్ గజ్జెల స్వామి**

పెగడపల్లి, ప్రభాతవార్త:



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వర్ణ నిర్మూలన జాతీయ గజ్జె ల స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ణ నిర్మూలన జాతీయ కన్వీనర్ గజ్జల స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత,సంఘ సంస్కర్త,అధ్యాపకుడు, అంటరాని తనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ రని కొనియాడా రు. అంబే ద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హైదరాబాదు ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. దేశానికి చేసిన సేవలకు గాను ఆ మహనీయుడి మరణానంతరంకి భారతరత్న ఖీ అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం జరిగిందనీ,వారు రచించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ అధ్యక్షులు బత్తుల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు, మాజీ జెడ్పిటిసిలు కాసు గంటి రాజేందర్రావు, తోట మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓ రుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, పల్లె మోహన్ రెడ్డి, పూసాల తిరుపతి, గంగుల కొమురెల్లి, బొమ్మెన స్వామి, ఇస్లావత్ రవి నాయక్, మర్రి పెల్లి సత్యం, మద్దెల సుధీర్, దీకొండ మహేందర్, నగవత్ తిరుపతి నాయక్, శ్రీరామ్ కరుణాకర్, నుంకే దుర్గాప్రసాద్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి బిఆర్ అంబేద్కర్

ప్రభాతవార్త, పెగడపల్లి:

మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాన్ని గోసంగి కుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పెగడపల్లి మండలం నుంచి హైదరాబాద్ తరలి వెళ్లిన గోసంగి నాయకులు హైదరా బాదులోని ట్యాంక్ బండ్ వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయిచరణ్ మాట్లా డుతూ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఒకే సామాజిక వర్గానికి పరిమితం చేయవద్దని, అంబేద్కర్ అన్ని సామాజిక వర్గాల కోసం భారత రాజ్యాంగాన్ని రచించి అందరికీ స్వేచ్ఛ సమానత్వం ఓటు హక్కు,ని కల్పించారని , అంబేద్కర్ ఆలోచన విధానం కొనసాగాలని అంబేద్కర్ జీవిత చరిత్ర ని పాఠ్య పుస్తకాలలో చేర్చి విద్యార్థులకు బోధించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేష్ , ఉపాధ్యక్షులు కాదాశి అరుణ్ కుమార్ , రాష్ట్ర కోశాధికారి అంకమల్ల రమేష్ , అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అంబేద్కర్ ఆశయా లను నెరవేర్చడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మం డల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకల్ని అంబేద్కర్ కమిటీ సభ్యులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి హాజరైన లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారణమైందని పేర్కొన్నారు. అంబేద్కర్ కు ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించడం అభినందనీయమని అన్నారు. స్థానికంగా



అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని కొందరు తన దృష్టికి తీసుకువచ్చారని, రూ. 20 లక్షల రూపా యల వ్యయంతో భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ కమిటీ సభ్యులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఎదుగుదల ఓర్వలేకనే కాంగ్రెస్ భౌతిక దాడి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు**

గొల్లపల్లి ప్రభాతవార్త:



ప్రభుత్వ వైఫల్యాలను, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్ మరియు కార్యకర్తలపై దాడులు చేయడం రాజకీయంగా ఎదగడం ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులు చేశారని బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడి ఇంటిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసి ఇంట్లో ఉన్న బిజెపి నాయకులు,కార్యకర్తలు, ఇంట్లో ఉన్న మహిళల పై దాడి చేయగా విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు సోమవారం కట్ట మహేష్ ఇంటిని పరిశీలించి దాడిలో గాయపడిన మహేష్, కళ్యాణ్,వెంకటేష్‌లను పరామర్శించారు. వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమాలను ప్రశ్నిస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న మహేష్ మరియు కార్యకర్తల పైన దాడి చేసి మహిళలని కూడా చూడకుండా కొట్టటం వారి అహంకారానికి నిదర్శనమన్నారు.బిజెపి నాయకుల పైన గాని కార్యకర్తల పైన గాని భవిష్యత్ లో ఎవరైనా దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ,మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం ,నాయకులు ఒరుగంటి చంద్రశేఖర్, మర్రిపెల్లి సత్యం అన్నారు

## బుగ్గారంలో ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు గ్రామపంచాయతీ ఆధ్వ ర్యంలో నిర్వహించింది అంబేద్కర్ సంఘ నాయ కులు, అంబేద్కర్ అభిమానులు నాయకులు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పిం చారు కార్యక్రమం అనంతరం బుగ్గారం ప్రధాన రహదారుల వెంట అంబేద్కర్ సంఘాలు అభిమానులు యువత ఆధ్వర్యంలో, డిజె చప్పు ళ్ళతో, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా ఆయన కొందరి వాడు కాదు అందరివాడు అన్నారు అలాగే దళిత సంఘాలు, యువత ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు పాలాభిషేకం చేశారు ఘన నివాళి అర్పించారు. అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు, ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ హాజరయ్యారు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని అన్నారు. పాత్రికేయులు చుక్క గంగారెడ్డి మొగిలి సుదాన్ ఏలేశ్వరం గౌరి శంకర్ దూడ చిరంజీవి చిర్ర సత్యం నక్క చంద్రమౌళి, నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జై భీం అంటూ హోరెత్తిన యువత నినాదాలు**

ఎండపల్లి, ప్రభాతవార్త:





మండల వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ,అలాగే దీనికి ముందు మండలంలో అంబేద్కర్ సంఘాలు అభిమానులు యువత ఆధ్వర్యంలో, డిజె చప్పుళ్ళతో,ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి,ఆయన గొప్పతనాన్ని చాటే విధంగా, ఆయన కొందరి వాడు కాదు అందరివాడు అనే విధంగా ఆలోచింపజేశారు,అలాగే ,దళిత సంఘాలు, యువత ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు.

## రాజారాంపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి**

కుమారిమండలంలోని రాజారాంపల్లిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి హాజరై మాట్లాడుతూ,భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని,ఆయన కీర్తిని చాటారు.అంబారిపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు,మండలంలోని అంబారిపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోరగుంట రాజయ్య , బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల కొమరయ్య పి సాయి సోషల్ మీడియా విభాగం లింగంపల్లి లింగయ్య ఆరెల్లి మహేష్ మోతె లక్ష్మణ్ దుర్గం శ్రీను ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.అలాగేపాత గూడూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని పాత గూడూరు గ్రామంలో బోయిని సతీష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి, కొంగల చంద్రారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రెడ్డి మల్ల తిరుపతి, ఉప్పు రాజయ్య, ఉష్కమల్ల పరంధాములు, కోట శ్రీశైలం, దళిత సంఘ నాయకులు, దుర్గం కుమార్, బోయిని మహేందర్, మహంకాళి స్వామి, బోయని పవన్ కళ్యాణ్, బోయని మహేందర్, రామిళ్ళ సాయి, రేగుంట రమేష్, తదితరులు పాల్గొన్నారు,అలాగే మండలంలోని ఉండెడ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో చొప్పదండి లక్ష్మణ్, చిలుక లింగయ్య గంధం ఆనంద్ గంధం తిరుపతి, మ్యాన రాయ మల్లు, చిలుక అనిల్, చిలుక అశోక్, చొప్పదండి శంకరయ్య, చిలుక శ్రీకాంత్, చిలక రాజయ్య, చిలుక రాకేష్, చొప్పదండి రాజయ్య, గంధం రమేష్, తదితరులు పాల్గొన్నారు.అలాగే వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలుఎండపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వివేకానంద యూత్ అసోసియేషన్ వారు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891లో జన్మించారని ఆయన అసలు పేరు భీమ్రావు రాంజీ అంబేద్కర్ అని ఆయన న్యాయవాదిగా రాజకీయ నీతిజ్ఞుడిగాఆర్థిక శాస్త్రవేత్తగా,పలు రంగాల్లో కృషి చేశారని రాజ్యాంగాన్ని రచించిన గొప్ప ,మహోన్నత వ్యక్తి అని భారతదేశ చరిత్రలో అంబేద్కర్ జయంతి కివాలా గొప్ప ప్రాముఖ్యత ఉందని 1956లో అంబేద్కర్ బౌద్ధమతం స్వీకరించారని మరణాంతరం 1990లో భారతరత్న అవార్డు ఇచ్చారని యూత్ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వ పాలన

**-మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు**

**-ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని రూరల్ ప్రభాతవార్త:





రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటి, మంత్రి డి.శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులనురూ 11 కోట్ల 90 లక్షలతో ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. బగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో బీ ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటావని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పేడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రూ.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూ.2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్ అండ్ బి ఎస్ఇ కిషన్ రావు, ఈ ఈ భావ్ సింగ్ ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

**అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ, విగ్రహావిష్కరణ**

వేములవాడ, ప్రభాతవార్త:





బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఆయన ఆలోచన విధానంతో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో రూ.30లక్షలతో అంబేద్కర్ చౌరస్తా సుందీకరణలో భాగంగా నూతన అంబేద్కర్ చౌరస్తా, కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా రూ.30లక్షలతో కూడలి అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభి వృద్ధికి గత బడ్జె ట్‌లో రూ.50కోట్లు, ఇటీవల బడ్జెట్‌లో రూ.100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధి, రాజన్న ఆలయ అభివృద్ధి రెండు కళ్లలా ముందుకు పోతున్నామని తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి చేయిస్తున్నామని, శృంగేరి పీఠాధిపతి, బ్రహ్మణుల నుంచి సూచనలు తీసుకొని ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. వేములవాడ రెండో బైపాస్ రోడ్డులో 80లక్షలతో కూరగాయల మార్కెట్ సముదాయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంస్య విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం పూర్వ జన్మ సుకృతమని అన్నారు. రాబోయే రోజుల్లో వేములవాడ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తూ ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులున్నారు.

## అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**- రామగుండం కమిషనరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత రత్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఆవిర్భావంలో బిఆర్.అంబేద్కర్‌ది కీలక పాత్ర

**- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**- మచ్చుపేటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఆవిర్భావించడంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ది కీలకమైన పాత్రని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఇజిఎస్ నిధులతో బహుగుళ్ల గుట్టకు నిర్మించిన సిసి రోడ్డు, 14లక్షలతో మచ్చుపేట నుంచి బహుగుళ్ల గుట్ట వరకు నూతన కరెంట్ లైన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా తమ పార్టీ ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని తెలిపారు. సమగ్ర వర్గాల అభివృద్ధే ధ్యేయంగా అందరిని కలిపి ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగ రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని తెలిపారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకొని వెళ్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మంథని అసెంబ్లీ నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు దుండె రాజేందర్, బొడ్డు రవీందర్, గోవిందుల ఆనంద్, ఎపిఎం పద్మ, సిసిలు తిరుపతి, రాధిక, గ్రామస్తులు, రైతులున్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి 134వ జయంతి వేడుకలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు,మాజీ మేయర్ కొంకటి లక్షి   ్మనారాయణ, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, మాజీ మేయర్ జాలి రాజమణి, సిపిఎం నాయకులు వై.యాకయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైస రాజేష్, టిడిపి నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు తదితరులున్నారు. బిజెపి ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి బిజెపి పెద్దపల్లి ఎంపీ కంటెస్ట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, బిజెపి మహిళా నాయకురాలు సొమారపు లావణ్య హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బిజెపి దళిత మోర్చ జిల్లా కార్యదర్శి పుల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో ఎఫ్‌సిఐ ఎక్స్ రోడ్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బిజెపి అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుండ సుభాష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గోదావరిఖనిలోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ఆఫీసులో యూనియన్ అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్‌లో ఎఐటియుసి ఆర్జీ 1 కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్, ప్రజా సంఘాల నాయకులు ఎజ్జ రాజయ్య, రేణికుంట్ల ప్రీతం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్‌లు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గోదావరిఖని సిఐటియు కార్యాలయంలోని శ్రామిక్ భవన్‌లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అంబేద్కర్ చిత్ర పటానికి ఆర్జీ 1 అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎఫ్‌సిఐ కార్నర్‌లో అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఏరియా కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి ఎం.రామాచారి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రామగుండంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం.రామాచారి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ ఆధ్వర్యంలో రామగుండం, అంతర్గాంలలో అంబేద్కర్ విగ్రహానికి, రామగుండం రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గోదావరిఖని యూనివర్సిటీ పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ చెరుకు రవి, అజయ్ కుమార్, యాదయ్య, డాక్టర్ సుధా రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టుకు తడి అందించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో దీ 86 కెనాల్ ద్వారా చివరి తడికి సాగు నీళ్ల అందించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్ డాక్టర్ రాజయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి ఆయకట్టు అయినా మండలంలోని చివరి గ్రామాలకు కాలువ నీళ్ల పుష్కలంగా అందించడంతో రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ పంటలకు కెనాల్ నీళ్ల  కట్టుకున్న సందర్భంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చివరి ఆయకట్టుకు  నీళ్ల అందించి మరియు ప్రభుత్వ షెడ్యూలు ప్రకారం కాకుండా పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు చివరి తడి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి చివరి ఆయకట్టుకు  చివరి తడికి నీళ్ల అందించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందని అదేవిధంగా రైతుల పంటలు కాపాడి రైతుల బాగోగులు తెలిసిన  ఎమ్మెల్యే విజయ రమణారావుకు మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే ఇన్ని రోజులుగా వార  బందు తోటి కెనాల్ నీళ్ల వచ్చే సమయంలో ప్రతి తడికి కెనాల్ ద్వారా ఎక్కువ మొత్తంలో నీళ్ల వచ్చి చివరి ఆయకట్టుకు నీళ్ల అందించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు అదేవిధంగా  కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు మండల ముఖ్య నాయకులకు అలాగే పోత్కపల్లి ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బందికి పోత్కపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ దాసరి రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఈ నెల 21న తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ

పెద్దపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈనెల 21న హైదరాబాద్ సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ జరుగుతందని ఉద్యమకారులు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి సంబంధించిన పోస్టర్‌ను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21న సోమవారం సికింద్రాబాద్ లోని సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి ఉద్యమకారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళల విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు దెబ్బడ చంద్రకళ, రాష్ట్ర సెక్రటరీ బింగు రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్, రాష్ట్ర మహిళ కార్యదర్శి లలిత ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ, రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం చర్లపల్లి సురేష్ గౌడ్, పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జునుగారు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మూల మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలవల తిరుపతి, కన్నూరి ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమ జేఏసీ కళాకారుడు ధర్మారం మండలం అధ్యక్షులు చింతల తిరుపతి, జిల్లా కార్యదర్శి గుజ్జుల పద్మ, జిల్లా కళాదేవ భారతి, గోదావరిఖని అధ్యక్షురాలు, మైనార్టీ అధ్యక్షురాలు ఖతిజా, సంకటి నరసమ్మ, జిల్లా కార్యదర్శి కంకటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రామగుండం, ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, కోడూరు రమేష్, నాయకులు మచ్చ విశ్వాస్, తడగొండ నరసన్న, కుడుముల సంజీవ్, అందే రాజకుమార్ చారి, సిలువేరు అంజి, పల్లికొండ నర్సింగ్, ఈదునూరి చిరంజీవి, పంగ రవి, బండారి శ్యామ్ పటేల్, బియ్యాల మహేందర్, మాదర బోయిన రాకేష్, అపర్ణ, జక్కుల పద్మ, ప్రవీణ్ తదితరులున్నారు.

## దేశంలో ఇప్పటికీ రాజ్యమేలుతున్న కుల వ్యవస్థ

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లిలో కెపిపిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికి కూడా కుల వ్యవస్థ రాజ్యమేలుతున్న పరిస్థితి ఉందని కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ పరిరక్షణకై పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మతం కులం పేరుతో ఘర్షణలు పెట్టి పబ్బం గడుపుతుందని అన్నారు. ఒక 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1000 మందిని కులం పేరుతో చంపేశారని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయన్న ఒక ఆలోచనతో ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని అన్నారు. వీటన్నింటిని తిప్పికొడుతూ రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కోసం భారతదేశ ప్రజలందరూ అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్, సీపల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, బాలసాని లెనిన్, అరికిల్ల రామలక్షి   ్మ, కుమ్మరి నవీన్, రాజు, శేఖర్ తదితరులున్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం వివిధపోటీలల్లో విజేత్కలైన విద్యార్థులు వెన్నెల, దివిజ, అనూష, హర్షిత, సాహిత్య, గీతాంజలి, సంజిత, దిలీప్, భవానీ, వినీత్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ చెరుకు రవి, అజయ్ కుమార్, యాదయ్య, డాక్టర్ సుధా రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై.ప్రసాద్ తదితరులున్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరి గసంజయ్ కుమార్‌తో పాటు ఇతర కార్య వర్గ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి అంజయ్య, ఉమర్, ముచ్చకుర్తి కుమార్, ప్రదీప్ కుమార్, భారతి దేవి చౌహాన్, శోభారాణి, గోపాల్ రెడ్డి, పంగ శంకర్, రాగం శ్రీధర్, పులిపాక రాజకుమార్, గాదె శ్రీలత, సీనియర్, జూనియర్ న్యాయవాదులు గంట నారాయణ, జాగిరి రాజయ్య, మేడ చక్రపాణి, బల్మూరి అమరేందర్ రావు, ్శైలజ, కిషన్ రావు, గొర్రె రమేష్ తదితరులున్నారు.

## 102 దేశాల్లో జయంతి వేడుకలు జరుపుకుంటున్న మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

**బస్టాండ్ చౌరస్తాను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలి**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
**ఘనంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**
**కులాంతర వివాహం చేసుకున్న 9 మంది జంటలకు 22.5 లక్షల పంపిణీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచంలోని 102 దేశాలలో జయంతి వేడుకలు జరుపుకుంటున్న మహనీయుడు కేవలం భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మాత్రమేనని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కులాంతర వివాహం చేసుకున్న 9 మంది జంటలకు ప్రోత్సాహకంగా 22.5 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని, అంబేద్కర్ దూర దృష్టితో అనేక సమస్యలను పరిష్కారం చూపుతూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా కలిసి పని చేయాలని అన్నారు.!! జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు. పార్లమెంటులో కూడా అంబేద్కర్‌ను పాలక పక్షాలు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త , విద్యావేత్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. పెద్దపల్లిలోని బస్టాండ్ చౌరస్తాను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. దసరా నాటికి పెద్దపల్లి బస్సు డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.!!!! సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి అనేక దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ సమాజంలో అంటరానితనం, దేశంలో వివిధ రాష్ట్రాల్లో దళితులపై అనేక దాడులు, హత్యలు జరుగుతున్నాయని వాటిని నిర్మూలించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని అన్నారు. అంటరానితనం నిర్మూలించాలంటే దళిత జాతి ప్రజలు మేల్కొని ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన మార్గదర్శ తత్వంతో యువత గొప్ప గొప్ప చదువులు చదివి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతి గ్రామ గ్రామంలో అంబేద్కర్ స్టడీ సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌ను కోరారు. !!!! ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పర్శన్ స్వరూప, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, అంబేద్కర్ సంఘాల జాతీయ నాయకులు మామిడిపల్లి బాపయ్య, మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ (సన్నీ). మాజీ జెడ్పిటిసి లంక సదానందం, కాంగ్రెస్ నాయకులు ఆసంపల్లి వాసు, సిఐటియు నాయకులు కల్లెపల్లి అశోక్, సీపల్లి రవీందర్, మహనీయుల ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొంకురి కైలాసం, కందె కరుణాకర్ తదితరులున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో, మున్సిపల్ పరిధిలోని సుగ్లాంపల్లెలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, గణేష్, మార్కెట్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు , రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిఆలయ ఈవో శ్రీకాంత్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా, శాంతియుతంగా నిర్వహించబడిన సందర్భంగా, ఈ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టిన జిల్లా పోలీస్ శాఖకు కృతజ్ఞతగా, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.. జయంతి ఉత్సవాల రోజులలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, భద్రతతో కూడిన శాంతియుత వాతావరణంలో దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్న పోలీస్ శాఖకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జయంతి సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరయ్యారు. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన హనుమాన్ మాల విరమణ భక్తులకు, ప్రజలకు, పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు. ఇతర జిల్లాల నుంచి సాయం చేసిన పోలీసు బృందాల సహకారం, క్షేత్రస్థాయిలో పనిచేసిన జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది వల్లే ఈ ఉత్సవాలు విజయవంతంగా జరిగాయి అన్నారు. అదే విధంగా భవిష్యత్తులో నిర్వహించబోయే పండుగలు, కార్యక్రమాల సందర్భాల్లో కూడా పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లకు ముందుంటామని తెలిపారు.యొక్క కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, సూపరిండెంట్ సునీల్, మల్యాల సి.ఐ రవి, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్.ఐ నరేష్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు2024 25ఇంటర్లో లో 139 బహుమతులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

:జగిత్యాల 202425 సంవత్సరానికి తుది దశ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, జగిత్యాల1 బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం ఇంటర్లో లో 139 బహుమతులు గెలుచుకున్నారు.విజేతల వివరాలు ఇలా ఉన్నాయి గ్రాండ్ ప్రైజ్ (ల్యాప్‌టాప్): 1 1వ బహుమతి (టాబ్): 1 2వ నుండి 5వ స్థాయిల వరకు స్పెషల్ ప్రైజులు: 9 కన్సోలేషన్ బహుమతులు: 46 గోల్డ్ మెడల్స్: 76 1వ మరియు 2వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక బహుమతులు: 8ఈ విజయాన్ని గౌరవిస్తూ డైరెక్టర్ మల్లెంపాటి విద్యా , చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ విద్యార్థులను అభినందించారు.ఇంటర్లో వ్యవస్థాపకులు జగదీష్ కమిటీ హెడ్ పి.టి. ఉషా, డైరెక్టర్ మధుమిత ఎం కూడా విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.ఇది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విజయం. ఈ ఘనత సాధనలో భాగస్వామ్యం అయిన టీచర్లు, తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉచిత మినరల్ వాటర్ పంపిణీ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రమైన కొత్త బస్టాండ్ సమీపంలో శ్రీ భగవాన్ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ చలివేంద్ర కార్యక్రమాన్ని సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మరియు శిగిడి డిపో మేనేజర్ కల్పన ప్రారంభించారు. తదనంతరం సేవాదళ్ సభ్యులచే ప్రయాణీకులకు మరియు శిగిడి స్టాఫ్ కి చల్లని మినరల్ వాటర్ అందించారు. సత్యసాయి సంస్థ ద్వారా సామాన్య ప్రజల దాహాన్ని తీర్చే ఇంతటి చక్కని సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమ నిర్వాహకులైన సత్యసాయి సంస్థ సభ్యులను శిగిడి డిపో మేనేజర్ కల్పన గారు మరియు స్టాఫ్ అందరూ అభినందనలు తెలియజేసారు. సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో ఈ రోజు నుండి 2 నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు ఉచితంగా మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని, ప్రయాణికులు మరియు ఇతరులు మినరల్ వాటర్ బాటిల్ ఒక్కొక్కటి 20 రూపాయలు పెట్టి బయట కొనుక్కొనే బదులు ఈ ఉచిత సేవను వినియోగించుకొని వారి దాహార్తి ని తీర్చుకోవాలని తెలిపారు. అలాగే అందరి సౌలభ్యం కొరకు ఈ సారి నూతనంగా స్టీల్ షెడ్ తయారు చేయించడం జరిగిందని, ఈ రోజు నూతన షెడ్ కి పూజ మరియు ఇత్యాది పుణ్యావచన కార్యక్రమములు నిర్వహించి సేవకు అంకితం చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే ఈ వేసవిలో వివిధ దీనజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా మండే ఎండలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి పెద్ద గొడుగులు , చిన్న గొడుగులు , చెప్పులు , తల టోపీలు , బట్టర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు , ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి సేవలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, గుండ రాజశేఖర్, కొత్త ప్రతాప్, అర్వపెల్లి ఆనంద్, రాచకొండ విద్యాధర్, తాటిపర్తి దశరథ రెడ్డి , ఠాకూర్ నారాయణ్ సింగ్ , పిప్పరి రాజేందర్, పూటూరి భాస్కర్ , పూరెడి ఆనందం, మోటూరి శంకర్, పూటూరి నాగరాజు, సామ సునీల్, గణపతి నరేందర్, కొత్త లక్ష్మీనారాయణ, బొడ్ల లక్ష్మణ్, కటకం చంద్రమోహన్,అమిరిశెట్టి ప్రభు,కట్కూరి మల్లేశం,గందె శ్రీకాంత్, మరియు మహిళా సభ్యులు మరియు శిగిడి డిపో మేనేజర్ కల్పన , శిలీ లక్ష్మణ్ మరియు స్టాఫ్ కూడా పాల్గొనడం జరిగింది .

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు కొల్వాయి తల ధర్మారం మంగేళ గ్రామాలలో డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం మరియు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ గ్రామాలలో గల అంబేద్కర్ విగ్రహాలకు మరియు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించినరు. మండలంలోని తుంగూరు గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి స్వీట్లు పండ్లు పంపిణీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం ఏదైనా ఉంది అంటే భారత రాజ్యాంగం భారత ప్రజలు స్వేచ్ఛ వాయు పీల్చుతున్నారంటే తమ హక్కులను పొందుతున్నారంటే అది కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించినటువంటి రాజ్యాంగం వలన సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ ప్రసాదించినటువంటి ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటు హక్కును ప్రసాదించింది అంబేద్కర్ అని మీ ఓటు హక్కు ద్వారా భవిష్యత్తు నిర్ణయించే అధికారం ప్రసాదించింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరివ నాగభూషణం, మాజీ జెడ్పిటిసి పాత పద్మ రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, మాజీ సర్పంచ్ గంగారాజం, మాజి ఎంపిటిసి ఆడెపు మల్లీశ్వరి తిరుపతి, బిజెపి నాయకులు ఆడేపు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూదూరి మహేష్, మొగిలి, భూపతి, సృజన్, శ్యామ్ రాజ్,మల్లేష్,అనిల్, శేఖర్, రమేష్,నరేష్, గి.జితేందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఆర్సిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి అంబేద్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చెన్ను పాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కీర్ సూచనల మేరకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉమెన్ ఫోర్స్ ఆధ్వర్యంలో హెచ్ఆర్సిఐ సభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని రూరల్ మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి లక్కం రాజ్యలక్ష్మి గారు .మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం ప్రకారంగా భారతదేశంలో కుల, మత వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవిస్తున్నారని, ప్రతి పౌరుడు హక్కులను పొందాలని వాటి బాధ్యతలను గురించి కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుందారపు గంగాధర్ కుందారపు లావణ్య కర్ణాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త






రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిని గోపి ఆధ్వర్యంలో



జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు రవీందర్, రాజిరెడ్డి, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాసిన మహనీయుడు ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, సెస్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆకునూరి శంకరయ్య, అడ్డగట్ల మురళి, మేన రవి తదితరులు పాల్గొన్నారు. టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు దుమాల రామనాథ్ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంజయ్య, వాసుదేవరావు ,దేవేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పలు పార్టీల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్దం వేణు, రాజేందర్ రెడ్డి, ఐలయ్య యాదవ్, మహేందర్ రెడ్డి, భూమయ్య, పసుల వెంకటి, జితేందర్ గౌడ్, పర్శరాములు, పల్లె నర్సింహా రెడ్డి, అనిల్, వెంకట నర్సింహా రెడ్డి, రాకేష్, లింగం, గన్నారం నర్సయ్య, ప్రసాద్, మహేష్, స్వామి, సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండలంలోని బంజారు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తుడుం రవీందర్ ఆధ్వర్యంలో 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు కన్నం దేవరాజు ను ఏ ఎం సి డైరెక్టర్ నక్క శ్రీనివాస్, పర్లపల్లి దేవయ్య , గుగులోతు హరిలాల్, రఫీ, మల్యాల అశోక్, జెలందర్, భట్టు పిర్యా, భట్టు కిషోర్, పర్లపల్లి బాబు, లచ్చిరాం గుగులోతు రవి కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు శాలువాతో సన్మానించారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని!! సంఘాల నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుందని, మహిళలందరికీ ఉచితంగా బస్సు సేవలు అందిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలని మహోన్నత ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. నేత కార్మికుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని, నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ శాఖలకు అవసరమయ్యే అన్ని ఆర్డర్లు సిరిసిల్లకు అందించేలా ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి ఆగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేస్తుందని ప్రభుత్వ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో అనారోగ్యం తో బాధ పడుతున్న కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం పరామర్శించారు. ముస్కువానిపల్లె గ్రామ తాజా మాజీ సర్పంచ్ ముస్కు మల్లయ్య అనారోగ్యం తో ఉండగా పరామర్శించి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు, మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, పర్శరాములు, సాదుల్, రఘు, శంకర్, భాస్కర్, నర్సింహారెడ్డి, వెంకన్న, తిరుపతి, రవి తదితరులు పాల్గొన్నారు

## బందారపు నవీన్ కుమార్ కుటుంబానికి పి ఆర్ టి యు ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కుసుమ రామయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ సిరిసిల్లలో ఔట్సోర్సింగ్ లో ఒకేషనల్ టీచర్ బందారపు నవీన్ కుమార్ గత ఫిబ్రవరి 11 తారీఖున పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మరణించడం జరిగింది. పి ఆర్ టి యు లో క్రియాశీల సభ్యత్వం కలిగిన నవీన్ కుమార్ కుటుంబానికి సంఘం తరఫున గౌరవనీయులు పి ఆర్ టి యు ఎస్ మాజీ అసోసియేట్ అధ్యక్షులు వంగా మహేందర్ రెడ్డి చేతుల మీదుగా నవీన్ కుమార్ భార్య గడ్డం కిరణ్మయికి రూ లక్ష రూపాయల చెక్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు బుక్య హజూ నాయక్ గారు పితర్గియు మండల ప్రధాన కార్యదర్శి బూర్ల సత్యనారాయణ గారు అలాగే వొకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ కోశాధికారి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .



## తాళ్లపెల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారం తో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద తాళ్లపెల్లి గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరి అయ్యాయి. సిసి రోడ్ నిర్మాణ పనులను మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్ సోమవారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, పల్లె



సాయి ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వజ్జపెల్లి శ్రీకాంత్, చక్రాల కార్తీక్, సింగిరెడ్డి వెంకటరామ్ రెడ్డి, అబ్బు నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సామ భాగ్యరెడ్డి, నాంపల్లి హరీష్, కనకయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్త న్యాయవాది స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డ్డా బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు భూపతి రావు రాజేందర్ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు మల్లారెడ్డి రాష్ట్ర కార్యదర్శులు జూపాక సుదర్శన్ రాజేందర్ రావు శ్యామ్ సుందర్ గంగాధర్ నాయకులు హరీష్, విజయరావు రాజేష్ సురేందర్ రమేష్ శ్రీధర్ గంగరాజు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన మోరపల్లి గ్రామస్తులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మోరపల్లి గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ శ్రీ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ బొల్లె గంగారాం బన్నీ కాషావత్తుల గంగాధర్ విజయ్ అంబేద్కర్ యువ జన సంఘసభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు ఆలయ ఇన్స్పెక్టర్ పై దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానానికి వివిధ ప్రాంతాల నుండి భక్తుల కొంగుబంగారం శ్రీఆంజనేయస్వామి దర్శనమునకు భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు. ఇటువంటి ఆంజనేయ స్వామి దర్శన భాగ్యం సామాన్య భక్తులకు నిరాశగా మిగిలింది. అయితే చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి రాగా చిన్న జయంతి ఉత్సవాలు తర్వాత సోమవారం రోజున భక్తులు రద్దీ లేకున్నా ఆలయ ప్రాంగణంలో పనిచేసే ఆలయ ఇన్స్పెక్టర్ అశోక్ అనే అతను స్వామి వారి దర్శనానికి వెళ్లే వరస మార్గాల్లో ఆడవాళ్లు, మగవాళ్ళు, చిన్నపిల్లలు అని చూడకుండా చేతులు వేసి దురుసుగా తోసివేస్తూ అతనికి ఇష్టమైన వారిని గర్భాలయ దర్శనానికి పంపించి దర్శనం చేపిస్తున్నాడని అతనిపై ఆలయ అధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు, బిజెపి పార్టీ మాజీ కొడిమ్యాల మండల అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ దేవాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంచి ఫిర్యాదులో ఇతర జిల్లాల నుండి ఇతర రాష్ట్రాల నుండి అంజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఏ ఆటంకం కలగకుండా చూడాలని, అదేవిధంగా ఈవో పర్యవేక్షణ లేక ఉద్యోగస్తులు ఇష్టారాజ్యాంగ ప్రవర్తిస్తున్నారని తెలిపారు. క్రమశిక్షణతో సామాన్య భక్తులకు సౌకర్యం కలిగేలా చూడాలని సామాన్య భక్తులకు అసౌకర్యం కలిగిస్తున్న భక్తులపై దురుసుగా వ్యవహరిస్తున్న ఇన్స్పెక్టర్ అశోక్ పైన చర్య తీసుకోవాలని లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని ఫిర్యాదులు తెలిపినట్లు రవీందర్ అన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం తోనే

ప్రతి ఒక్కరికి అవకాశాలు

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

అంబేద్కర్ కు ఘన నివాళి వైభవంగా జయంతి ఉత్సవాలుహాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి

జగిత్యాల , బ్యూరో ప్రభాత వార్త:



అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా++ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో తహసిల్ చౌరస్తా వద్ద డా++ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి లక్ష్మణ్ కుమార్ పూలమాల వేసి ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆద్వర్యం లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని, కేక్ కట్ చేసి, ప్రసంగించారు. అదేవిధంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ,జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని , ఆ మహానేత కన్న భారతావని కోసం కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు.!!1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య ఉద్యమించు సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల డిఎస్పి దుర్శేటి రఘు చందర్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంఘసభ్యులు, నాయకులు, అధికారులు, ప్రజలు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ...అగ్ని ప్రమాదం నివారణ కు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలీ.ప్రతి ఒక్కరికి అగ్ని ప్రమాదం ,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రమాదం జరిగితే చేపట్టాల్సిన చర్యలు పై అవగాహన తప్పనిసరి.గృహ నిర్మాణాలు,స్కూల్,వ్యాపార కాంప్లెక్స్ ల అనుమతుల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలి అన్నారు.వేసవిలో రైతులు,ప్రజలు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,అప్పుడే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఓ కృష్ణకాంత్, ఎల్ ఆఫ్ రవీందర్, జి.మదు,నాయకులు కోలగని సత్యం,శరత్ రావు,ప్రభాత్ సింగ్ ఠాగూర్,ఆరుముల్ల పవన్,రంగుమహేష్,వెంకటేష్,శ్రీరామ్ భిక్షపతి,చిట్ల మనోహర్,ప్రవీణ్ రావు,లవ కుమార్,అధికారులు మల్లేశం,వెంకటేశ్వర్ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం తోనే భారతదేశం విలువలతో కలిగి ఉన్నది

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రపంచంలోనే భారతదేశం ఎంతో విలువలతో కలిగి ఉన్నదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య విలువలతో వెలుగొందుతోంది. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కు రాజ్యాంగమే మూలం.కొన్ని శక్తులు రాజ్యాంగాన్నీ నీరుగార్చే కుట్ర చేస్తున్న తరుణంలో భారత రాజ్యాంగ పటిష్టత కోసం పాటుపడాలిఅఖిల భారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాజ్యాంగ పటిష్టత కోసం కృషి చేయలన్నారు.రాజ్యాంగ విలువలను, నైతికతను పాటించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భారత దేశం లో ప్రజాస్వామ్య విలువలకు బాటలు వేశారు.అంబేద్కర్ దూరదృష్టి తో రాజ్యాంగంలో పేర్కొన్న నిబంధన లతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.అఖిల భారత కాంగ్రెస్ సూచనల మేరకుజగిత్యాల జిల్లా లో గ్రామ గ్రామాన జీవన్ రెడ్డి గారి ఆద్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకుంటున్నాం. ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ రఘు రాజేష్ స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవాని మెస్ ప్రారంభించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ లో భవాని టిఫిన్ సెంటర్ మెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్ నియోజకవర్గ అధ్యక్షుడు స్వామి రెడ్డి కాంగ్రెస్ నాయకులు గుండ మధు గారు అద్నాన్ తదితర నాయకులు పాల్గొన్నారు...

## సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యంను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల సిటీ కేబుల్ అధినేత,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం ప్రమాదవశాత్తూ గాయపడగా వారిని జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,ఆత్మ చరణ్ రావు,దశరతం తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి...

### ప్రతి పల్లెలో.. ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు..

### జై భీమ్.. జై అంబేద్కర్ నినాదాలతో మార్మోగిన పల్లెలు...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ప్రపంచంలోనే గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మానకొండూరు మండలంలోని ప్రతి పల్లెల్లో వేడుకలను దళిత సంఘం, కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, కనకం అశోక్, దళిత సంఘం నాయకులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.ప్రతి పల్లెల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.. మానకొండూర్, మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగాపూర్, వెల్ది, లక్ష్మీ మ్రపూర్, వేగురుపల్లి, పచ్చునూర్, ఊటూరు, కొండపలకల, చెంజర్ల, దేవంపల్లి, ముంజంపల్లి, సదాశివ పల్లి, మానకొండూరు, అన్నారం, గట్టుదుద్దనపల్లి, గంగిపల్లి, రంగ పేట గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లెల్లో జై భీమ్ జై అంబేద్కర్ నినాదాలతో మార్మోగాయి. దళిత సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, దళిత సంఘం నేతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాములోరి రథం ఎక్కాడు.. మొక్కు తీర్చాడు..

### ఇక రాష్ట్ర బిజెపి రథసారధి పగ్గాలు చేపట్టాలి..

### అక్కడ నాగేందర్.. ఇక్కడ రాజేందర్..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

నాటి త్రేతయుగం నుండి, నేటి కలియుగం వరకు దక్షిణ భారతవనిలో అపరఅయోద్యగా వెలుగొందుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి

బ్రహ్మోత్సవాలలో 11వ రోజు సీతరామచంద్రస్వామి స్వర్ణరథంపై వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ఆసిన్నులై అశేశంగా తరలివచ్చే, రామభక్తులకు దర్శనమిచ్చేముందు ఆరణ్యావాసం, అజ్ఞాతవాసం ముగించుకుని వచ్చి, కళ్యాణం, శ్రీరామ పట్టాభిషేకం ఘట్టాలు ముగించుకుని స్వర్ణరథం మీద నుండి భక్తుల న్యాయమైన కోర్కెల తీర్చే అభయమిచ్చే ముందు దశవతారాలలో ఒక అవతారమైన శ్రీసీతరామచంద్రస్వామిని భక్తుల కంటే ముందే ముక్కోటి దేవతలు వైకుంఠం నుండి దిగి వచ్చి, ఆ రాత్రివేళ సీతరామలక్ష్మణ సమేత మూర్తులను దర్శించుకుంటారని ఇక్కడ ప్రతీతి. నాటి నుండి నేటి వరకు రథంపై ఉన్న దేవత మూర్తులను భక్తులు న్యాయమైన కోరిన ఏ కోర్కెలైన తీర్చుతారన్న ప్రగాఢ విశ్వాసంతో భక్తులు రథంపై చేరి మొక్కి కొబ్బరి కాయలు కొడుతారు. వచ్చే రథోత్సవానికి ఆ కోరికలు నెరవేరుతాయన్న నమ్మకం అంత ఇంత కాదు. అక్షర సత్యంగా కోర్కెలు నేరవేరుతాయి. ఇక్కడ సోమవారం జరిగింది సైతం అదే. గత సంవత్సరం కాలంగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర అధ్యక్షుని(రథసారధి)గా బిసి వర్గానికి చెందిన అందరిని కలుపుకుపోయే బలమైన నేతకు ఆ బాధ్యతలు కట్టబెట్టాలన్న కేంద్ర బిజెపి అధిష్టానం కసరత్తులో ఈ సారి నలుగురి నేతలను పరిగణలోకి తీసుకోగా, ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బిసి కులగణనలో 42శాతం బిసిలు ఉన్నట్టు తేటతెల్లం కావడంతో, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధిష్టానం దక్షిణ భారతంలో ఉన్న తెలంగాణ రాష్టాన్ని రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇక్కడ కాషాయ జెండా పాగవేయాలని చేస్తున్న రాజకీయ ఎత్తులు.. పైఎత్తులు, కదుపుతున్న పావులు అంత ఇంత కాదు. అన్ని సామాజిక వర్గాలను సమదృష్టిలో పెట్టుకుని, బిజెపి అధిష్టానం అడుగులు వేస్తున్నది. గత వారం రోజుల క్రితం మన పక్కనే ఉన్న తమిళనాడు

రాష్ట్రంలో బిసి సామాజిక వర్గానికి చెందిన బలమైన బిజెపి నేత నాగేంద్రన్ (నాగేందర్)ను అధ్యక్షుడిగా కేంద్ర హోం శాఖ మంత్రి సాక్షాత్తు అమిత్‌షాలాంటి నేత వచ్చి, అక్కడ బిజెపి అధ్యక్షున్ని ప్రకటించారు. ఇక్కడ తెలంగాణలో అదే రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నాయకున్ని ప్రకటన జరిగి తీరవల్సి ఉండే, బిసి సామాజిక వర్గం నుండి 25సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న ఈటల రాజేందర్‌ను అధ్యక్షునిగా ప్రకటించడానికి కేంద్ర బిజెపి అధిష్టానం నూటికి నూరు శాతం సుముకంగా ఉన్నప్పటికి ఎక్కడనో.. ఒక చోట చిన్న ఎర్రర్ వచ్చి, అధ్యక్షునిగా ప్రకటన చేయడం ఆగిపోతుండడంతో, కలవరపడ్డ మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అనుచరులు, ఆయన అభిమానులు లోలోపల మదనపడిపోతున్నారు. ఈ తరుణంలోనే సీతరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఇల్లందకుంట దేవస్థానంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుగుతున్నాయి. పెద్ద రథోత్సవం (చంద్ర రథం) నాడు రథంపైకి వచ్చి, కొబ్బరికాయ కొట్టి, సీతరామచంద్రస్వామిని గట్టిగా దర్శించుకోవాలని బిజెపి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ శ్రేణులు ఈటల రాజేందర్‌ను బలవంతం చేయడంతో అప్పటికే ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్న సమయంలో ఈ దేవాస్థానంలో ఆయన పరపతితో సుమారు రెండు కోట్ల రూపాయల ఖర్చుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన చరిత్ర ఉంది. ఇన్ని రకాల సేవలు చేసిన నాకు.. సీతరామచంద్రస్వామి ఆశీస్సులతో, ప్రజల అభిమానంతో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా ఈటల రాజేందర్ చేతికి పగ్గాలు రావడానికి రాములోరిని గట్టిగా మొక్కుకున్నారు. ఇల్లందకుంటకు వచ్చి, వాహానం దిగిన ఈటల రాజేందర్‌కు బిజెపి శ్రేణులు భూజన ఎత్తుకుని రథందాక తీసుకెళ్లి నినాదాలు చేసారు. రాములోరి రథం ఎక్కి ఈటల రాజేందర్ భక్తిశ్రద్దలతో మొక్కు తీర్చుకున్న కొద్ది రోజుల్లో రాష్ట్ర బిజెపి రథసారధి పగ్గాలు చేపట్టడమే ఇక ఆలస్యం. అక్కడ నాగేందర్,... ఇక్కడ రాజేందర్.. ఈ తులరాశికి చెందిన నాయకులు ఈ సంవత్సరంలో మరింత ముందుకు దూసుకుపోతారన్న జ్యోతిష్య పండితుల మాటలు నిజంకాబోతున్నాయి.

**స్థానిక ఎన్నికల్లో..** వార్డు సభ్యుడు మొదలుకుని, జెడ్పి చైర్మన్ వరకు మిమ్మల్ని గెలిపించుకుంటా..

తెలంగాణ రాష్ట్రంలో మరో 2-3 నెలలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి చెందిన నేతలను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుని, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మొదలుకుని, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు గడప గడప తిరిగి గెలిపించుకుంటానని మాజీ మంత్రి ఈటల రాజేందర్ సోమవారం ఇల్లందకుంట గ్రామంలో ఒక నాయకుని ఇంటిలో తేనీరు తాగుతూ, కార్యకర్తలకు అభయం ఇచ్చారు. 25 సంవత్సరాలుగా ఏడుసార్లు శాసనసభ్యునిగా అఖండ మెజార్టీతో, అటు అనాటి కమలాపూర్, ఇటు ఇనాటి హుజురాబాద్ నియోజకవర్గాలలో గెలిపించుకున్న కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, నాయకులు నాకు చేసిన మేలును మర్చిపోకుండా మీ రుణం తీర్చుకోవడానికి ఇక నుండి హుజురాబాద్‌లోనే మకాం వేసి, అన్ని గ్రామపంచాయితీలు, మండల పరిషత్ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి పార్టీకి కష్టపడి పనిచేసిన అందరిని గుండెల్లో పెట్టుకుంటానని, ధైర్యంగా ప్రజల్లోకి ముందుకు వెళ్లండి అని, బిజెపి పార్టీ శ్రేణులకు సంకేతాలు ఇచ్చినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నెలలోనే ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్నారని విశ్వసనీయ తెలియవచ్చింది.



# ఘనంగా అంజిత్ రావు జన్మదిన వేడుకలు..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్ రావు జన్మదిన వేడుకలు



గ్రామ యువకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి పంపిణీ చేపట్టారు. ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న వాల అంజిత్ రావు భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని, ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని తాళ్ల పెల్లి సంపత్ గౌడ్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చలిగంటి సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాసం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, ముక్కెర సతీష్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ వాస్తు శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావి డా. బిఆర్ అంబేద్కర్ జీవితం అందరికి స్పూర్తిదాయకం అని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి స్ఫూర్తి అంబేద్కర్ రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అజ్జు, మాజీ ఎంపిటిసి లింగయ్య, అంబేద్కర్ కమిటి ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-- అనంతపల్లిలో....**

మండలంలోని అనంతపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి 134వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బావాండ్ల కమలాకర్, గడ్డం వినయ్, తోడిటి చంటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగా సత్యం, మాజీ ఎంపిటిసి వంగపల్లి రాజిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, డైరక్టర్ తిరుపతి రెడ్డి, పర్శరాములు, డా. మధు, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఆరెపల్లి మధు, మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్లారపు చందు, కన్నం హనుమయ్య, రెయికంటి దుర్గయ్య, గంగాధర కరుణాకర్, గంగాధర అంజయ్య, గంగాధర నితిన్, గంగాధర మనోజ్, కరాను సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**-- మానువాడలో....**

మండల కేంద్రంలోని మానువాడ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ల్యాగల తిరుపతి, జనగాం శ్రీధర్ లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనగాం అరవింద్, పుత్తూరు హరీష్, అంగూరి అరుణ్ కుమార్, జనగాం చింటూ, లాగేలా పవన్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టారు.





## వీణవంక మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. కాగా వీణవంక మండల కేంద్రంతో పాటు గంగారం లో కాంగ్రెస్ పార్టీ, వీణవంక మండల కేంద్రంతో పాటు రెడ్డిపల్లి, చల్లూరు,



ఎలబాక, రామకృష్ణ పూర్, మామిడాలపల్లి తదితర గ్రామాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో కొండపాక, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లో బిజెపి ఆధ్వర్యములో వేర్వేరుగా నేతలు విగ్రహాలకు చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నేతలు, దళిత నేతలు మాట్లాడుతూ... దళిత జనోద్ధరణకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సీనియర్ నేతలు సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్యా, గంగాడి తిరుపతి రెడ్డి, పంజాల సతీష్, గెల్లు శ్రీనివాస్ తో పాటు మండల అధ్యక్షుడు నరేష్, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, సీనియర్ నేతలు ఆదిరెడ్డి, మల్లారెడ్డి, ఉడుత కుమార్ తో పాటు తదితరులు, సంఘాల నేతలు అంబాల మధునయ్యా, పోతుల నర్సయ్యా, వొరెం శ్రీనివాస్, ఒడ్డేపల్లి శ్రీనివాస్, అంబాల నర్సయ్యా, ఊట్ల దేవయ్యా, దాసారపు ప్రశాంత్ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చదువుకునే రోజుల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ఎన్నో అవమానాలు ఎదురైనా చదువును పక్కన పెట్టలేదని తెలిపారు. విద్య ద్వారా ఏమి చేయగలమో అంబేద్కర్ చేసి చూపించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూరిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో డాక్టర్ రమ్య, డాక్టర్ వరుణ్, డాక్టర్ రవి, డాక్టర్ భానుచందర్, డాక్టర్ వరుణ్ మాధవ్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాల మేరకు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు సూపరిండెంట్ నరేష్ తెలిపారు. మండల ఎడ్యుకేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీలు సుభాష్, నాగేంద్ర, శ్రీనివాస్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క చిత్రపటం, భారత రాజ్యాంగం యొక్క వాస్తుశిల్పికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలు కమలాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఉప్పల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 30 మంది బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొని ఎంజీఎం ఆసుపత్రికి డొనేట్ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సత్యపాల్, మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, చరణ్ పటేల్, రమేష్, శ్రీకాంత్, రోహిత్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు, రిటైర్డ్ ఎస్ఐ నతనీల్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర్లపల్లిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్



శ్రీరామ్ శ్యామ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సంపల్లి సంపత్ రావు, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచన కోసం వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు భారత రాజ్యాంగం ఆర్టికల్ 2 ప్రకారం నూతన రాష్ట్రంగా ఏర్పడిందని అన్నారు. భారత పార్లమెంటు వ్యవస్థ రాజ్యాంగంపై ఆధారపడి పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుల్లూరు ఈశ్వర్, పొట్టాల మల్లేష్, రాచపల్లి వెంకటేష్, కొమురయ్యా, రాజ్ కుమార్, రాజమోళి, శ్రీనివాస్, రవీందర్, సతీష్, తిరుపతి, సమ్మయ్యా, ఐలయ్యా, ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు తూతూ మంత్రంగా నిర్వహించారని కమిషనర్ తో వాగ్వివాదం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించి తూతూ మంత్రంగా నిర్వహించారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీను, బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ నిలదీసి వాగ్వివాదానికి దిగారు. గతంలో మున్సిపల్ పరిధిలో



మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించే వారని, అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఇచ్చి మధ్యాహ్నం వరకు నిర్వహించే వారని, ఈరోజు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తూతూ మంత్రంగా అరగంటలో ముగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. అక్కడికి బిజెపి పార్టీ నేతలు రాగానే ప్రోగ్రాం ముగిసిందని మున్సిపల్ కమిషనర్ వెళ్తుంటే బిజెపి నేతలు నిలదీయగా నిర్లక్ష్యంగా దాటవేసే ధోరణితో సమాధానం ఇవ్వగా బిజెపి నేతలు కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిఆర్ఎస్ నేతకు పరామర్శ...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర బిఆర్ఎస్ నేత పరిపాటి రవీందర్ రెడ్డి కుమార్తె గత 20 రోజుల క్రితం అనారోగ్యంతో అమెరికా లో మృతి చెందింది. కాగా రవీందర్ రెడ్డి సోమవారం స్వగ్రామానికి వచ్చిన సమాచారాన్ని తమ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్, సీనియర్ నాయకుడు గంగాడి తిరుపతి రెడ్డి, నేతలు పంజాల సతీష్, గెల్లు శ్రీనివాస్, పైడి కుమార్, చెపురి రాజు లు ఆయనను మృతికి గల కారణాలను తీసుకొని ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువతరం కృషి చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుముఖ ప్రజ్ఞవేత్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి హుజురాబాద్ ఆర్డీఓ సిహెచ్ రమేష్ బాబు, హుజురాబాద్ మున్సిపాలిటి కమిషనర్ కేంసారపు సమ్మయ్యా, అంబేద్కర్ జయంతోత్సవ కమిటి అధ్యక్షులు మారపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లయ్యా, మిడిదొడ్డి శ్రీనివాస్ లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల



నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన జయంతోత్సవ సభలో పలువురు మాట్లాడుతూ దేశంలోనే బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నింపిన వ్యక్తి అని, నవభారత రాజ్యాంగ నిర్మాత అకుంఠిత దీక్షాపరులు, నిరంతర అన్వేషి, అంబేద్కర్ మన దేశ అభివృద్ధి కోసం సర్వజాతుల సమన్వత అభివృద్ధి కోసం నిరంతరం ఆకాంక్షించాడని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ మన అందరి దయంగా ఉండాలని, కేవలం అంబేద్కర్ జయంతి వర్ధంతుల రోజునే కాకుండా మిగతా రోజుల్లో కూడా అంబేద్కర్ సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, సొల్లు బాబు, రుద్రారపు రామచంద్రం, వేల్పుల రత్నం, ఆలేటి రవీందర్, పాక సతీష్, పుష్పలత, మారేపల్లి సుశీల, అక్కినపల్లి శిరీష, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయత రాములు, పోలాడి రామారావు, ప్రకాష్, చంద్రశేఖర్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్, వినోద్ రెడ్డి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు. అలాగే హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో, విద్యుత్ కార్యాలయంలో, కోర్టు ఆవరణలో, బస్ డిపో ఆవరణలో, చెల్పూర్, పోతిరెడ్డిపేట తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆర్టీసీ డిఎం రవీంద్రనాథ్, టీఎస్ సింగ్, టిఐటి సారయ్యా, అశోక్ బాబు, చందుపట్ల జనార్ధన్, సందెల వెంకన్న, మారేపల్లి సంజీవరావు, రావుల భూపాల్ రెడ్డి, సిపిఎం నాయకులు కదిరే రమేష్, దాట్ల రత్నాకర్, లింగయ్యా, శంకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**-- అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం....**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రక్తదానం శిబిరం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 60 మంది పైగా రక్తదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యా, మేనేజర్ భూపాల్ రెడ్డి తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్కరమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, పలువురు ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 15న ద్విచక్ర వాహన వేలం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో స్ప్లెండర్ ప్లస్ టిఎస్ 02 ఈకె 8303 నంబర్ గల ద్విచక్ర వాహనం ఈ నెల 15న ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ కరీంనగర్ ఆధ్వర్యంలో వాహనము వేలం వేయబడునని ఎక్సైజ్ సిఐ మాధవి లత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనదలచిన వారు 50 శాతం ఈఎండి చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంకు చెందిన గొడుగు లింగయ్య ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని జమ్మికుంట మున్సిపాలిటి 1వ వార్డు మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న వారి కుటుంబ సభ్యులను పరమార్శించి నిరుపేద కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు, 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందజేశారు.

## దుర్గామాత ఆలయంలో ప్రతిష్టాపన

చందుర్తి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



చందుర్తి మండల కేంద్రంలో దుర్గామాత ఆలయంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ నిర్మాణదాత దారం నర్సయ్య కుమారులు దారం చంద్రం, సతీష్ ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు, ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల బాబు, సుంకి శ్రీనివాస్, సతీష్ తోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


## అంబేద్కర్ జయంతి వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్

చందుర్తి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):

చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో సోమవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చెలుకల తిరుపతి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి 1069 దరఖాస్తులు

చందుర్తి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి 1069 దరఖాస్తులు వచ్చినట్లు చందుర్తి మండల పరిషత్ అధికారులు తెలిపారు, రాజీవ్ యువ వికాసానికి మొత్తం ఆన్ లైన్ లో 1660 మంది దరఖాస్తులు చేసుకోగా మండల పరిషత్ కార్యాలయంలో 1069 దరఖాస్తులు సమర్పించారు, చివరి రోజు సోమవారం 286 మంది యువ వికాసానికి దరఖాస్తు చేసినట్లు మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ శరణ్య తెలిపారు, అంబేద్కర్ జయంతి సోమవారం సెలవు దినం అయినప్పటికీ పెద్ద ఎత్తున యువకులు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను అందజేశారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మధిర ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



రాజ్యాంగ నిర్మా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్యాలయంలో, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, యుటిఎఫ్, పిటిఆర్టియు యూనియన్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చందుర్తి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):





భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను చందుర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల, లింగంపేట, సనుగుల, నర్సింగాపూర్, మూడపల్లి, మర్రిగడ్డ, జోగాపూర్, బండపల్లి, ఆశిరెడ్డిపల్లి, రామారావుపల్లి, తిమ్మాపూర్, ఎన్గల్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి,చి పటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువకులు, పోలీసులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ చెల్కల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు అల్లాడి రమేష్, నాగం కుమార్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య చిలుక పెంటయ్య, మొకిలె విజందర్, చిలుక అంజిబాబు, దుమ్మ అంజయ్య, బత్తుల కమలాకర్. పులి సత్తయ్య, వెల్పుల దేవస్వామి. నీరటి శ్రీనివాస్, చిర్రం తిరుపతి, కటకం మల్లేశం. శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దళిత, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు, ఇక్కడ ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మచ్చుపేటలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులు ప్రారంభం

ముత్తారం, (ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మక చేపట్టి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ సురేష్ హాజరై పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు నీడ కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుదాటి గోవర్ధన్‌తోపాటు గ్రామస్తులున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు, అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మహంకాళి శంకర్, ఉపాధ్యక్షులు కుమ్మరి దయాకర్ సంఘం సభ్యులు బింగి స్వామి, గసికంటి శశి, గసగంటి రాజు, మహంకాళి లచ్చయ్య, మల్యాల గంగనర్సయ్య, కుమ్మరి చిరంజీవి, కుమ్మరి ఆశయ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు కటకం మల్లేశం,న్యాత దాసు, కొండ లక్ష్మణ్ గౌడ్,ఎండి అజీమ్, కటకం చంద్రయ్య, డాక్టర్ సత్తన్న, బుర్ర వెంకటి గౌడ్, గద్దం అనిల్ తో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



గొల్లపల్లి (ప్రభాతవార్త :

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం తో పాటు మండల వ్యాప్తంగా డా " బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల ప్రతినిధులు,బిసి,ఎస్సీ సంఘాల సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేద కుటుంబంలో పుట్టినా దేశ విదేశాలలో విద్యనభ్యసించి ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సభ్యులు ,బహుజన ,అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## బుగ్గారంలో ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

బుగ్గారం (ప్రభాతవార్త):

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించింది అంబేద్కర్ సంఘ నాయకులు, అంబేద్కర్ అభిమానులు నాయకులు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు కార్యక్రమం అనంతరం బుగ్గారం ప్రధాన రహదారుల వెంట అంబేద్కర్ సంఘాలు అభిమానులు యువత ఆధ్వర్యంలో, డిజె చప్పుళ్ళతో, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా ఆయన కొందరి వాడు కాదు అందరివాడు అనే విధంగా ఆలోచింపజేశారు, అలాగే ,దళిత సంఘాలు, యువత ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు పాలాభిషేకం చేశారు ఘన నివాళి అర్పించారు. అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరిపారు, ప్రత్యేక ఆహ్వానితులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ హాజరయ్యారు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని అన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు చుక్క గంగారెడ్డి మొగిలి సుదాన్ ఏలేశ్వరం గౌరీ శంకర్ దూడ చిరంజీవి చిర్ర సత్యం నక్క చంద్రమోళి, నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు